THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: సూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

LIBRARY MADRAS

ఆంధ్రపత్రిక

3182578

సిద్ధముగానున్నవి! సిద్ధముగానున్నవి!
హకల్ బెరీపిన్
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం: పండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 97. FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 7-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిగా పనిచేసిన కాంగ్రెస్‌వాదులపై చర్య

యాలూవద్ద దాడులవల్ల యుద్ధవిస్తరణ ప్రమాదం

బ్రిటిష్ మాజీమంత్రి స్ట్రాచీ హెచ్చరిక

స్ట్రాట్, జూలై 5. యాలూనది ఒడ్డునవున్న విద్యుచ్ఛక్తి యంత్రాగారాలపై విమానదాడులు జరపిందిచాలా అనాలోచితం అని బ్రిటిష్ మాజీ యుద్ధశాఖామంత్రి జాన్ స్ట్రాచీ ఈవేళ ఇక్కడ విమర్శించాడు.

"అమెరికా చర్యవల్ల యుద్ధరంగం మరింత విస్తృతం కావటమే తప్ప లాభమేమీ కలిగేదిలేదు. అమెరికాలో అనేకమంది దూరప్రాచ్యంలో సంభవిస్తున్న పరిణామములయొక్క సంఘటనలయొక్క నిజతత్వాన్ని గ్రహించలేకపోతున్నారు. ఎవరికాకనే ఎందుకు. సైనాయెడ అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్ ప్రదర్శిస్తున్న వైఖరే విపరీతంగావుంది. సైనాలో నిజంగా రాజీపడుగుకుం దామనే ఉద్దేశ్యం ఆయనకు లేదా అనిపిస్తోంది. సైనాలో కమ్యూనిస్టు విప్లవం జరిగిపోయింది; జరిగిపోయినదానిని కాదని ప్రయోజనంలేదు. జరిగింది జరిగినట్లుగా గుర్తించడమే మన పని.

కొరియాలో యుద్ధవిరమణ ఒడంబడిక కుదిరినపంటనే కమ్యూనిస్టు సైనాకి భద్రతామండలిలో ప్రవేశం ఇప్పించగలమని పశ్చిమరాజ్యాలు హామీ ఇవ్వాలి. అంతేగాక, ఫార్మోజా సమస్యాపరిష్కారానికి కూడా వెంటనే రాయబారాలు ప్రారంభించాలి అని ఆయన సూచించాడు.

మరొక మాజీకార్మిక ప్రభుత్వ మంత్రి పర్ హార్లేపక్రాస్ అదే సమావేశంలో ఉపన్యసిస్తూ, యాలూదాడులు జరిపే ముందు అమెరికా మనతో సంప్రతించకపోవటం కమ్యూనిస్టుల ప్రచారానికి బాగా బలిఇచ్చిందని, ఈ అనుభవాన్ని బట్టి ముందుకైనా ఇలాంటి తిరోవాతలు జరక్కుండా జాగ్రత్తపడటం అవసరమనీ హెచ్చరిక చేశారు. బ్రిటన్ అమెరికాల మధ్య పన్నిహిత సహకారం సాధించడానికి ఇతోధికంగా కృషిజరగాల్సిన్నదే ఈ ఉదంతంవల్ల మనం నేర్చుకోవలసిన నీతి.

దక్షిణ కొరియా అధ్యక్షపదవి

సింగ్మన్‌రీ ధోరణి

పూసాన్, జూలై 5: ఈసారి దక్షిణ కొరియా అధ్యక్షపదవికి జరగబోయే ఎన్నికలలో తాను పోటీచేయగోరటం లేదని అధ్యక్షుడు సింగ్మన్‌రీ ఈవేళ ఇక్కడ వెల్లడిచేశాడు. అయితే దక్షిణ కొరియా ప్రజలు తానే అధ్యక్షుడు కావాలని పట్టుపట్టేట్లయితే, అందుకు తాను అభ్యంతరం చెప్పనని ఆయన అన్నారు. అధ్యక్షుపదవికి పోటీ చేయగోరి అభ్యర్థులు తమ ఇచ్ఛవచ్చినట్లు ఎన్నికల ప్రచారాన్ని సాగించుకోవచ్చుననీ, ప్రభుత్వం అట్టి ప్రచారానికి ఎవిధంగానూ ఆటంకాలు కల్పించదనీ, సింగ్మన్‌రీ హామీ ఇచ్చాడు.

సింగ్మన్‌రీ ఈ మాటలలో ఒక్కటీ నమ్మదగిందిలేదనీ, ఇదంతా ఒక పెద్ద ఎత్తు అని ప్రతికూల పక్షంవారు వ్యాఖ్యానించారు. అధ్యక్షుడు సింగ్మన్‌రీకి ఆయన ప్రతిపక్షాలకు ఏర్పడిన రాజకీయ వివాదను పరిష్కరించడానికి పార్లమెంటులోకి వివిధ వర్గాల ప్రతినిధులతో కూడిన కమిటీ ఒకటి ఈ క్రింది విధంగా రాజీ ప్రతిపాదనలు తయారు చేసింది.—ఒక టి. అధ్యక్షుడు సార్వజనీన వోటింగుపద్ధతిని ఎన్నుకోబడాలి. రెండు, పార్లమెంటులో ఇదివరకువలె దిగువసభ మాత్రమేకాక ఎగువ దిగువ సభలు రెండూ వుండాలి.

మూడు, మంత్రివర్గంమీద విశ్వాసరాహిత్యం ప్రకటించి దానిని బర్తరఫుచేసే అధికారం పార్లమెంటుకు ఇవ్వాలి.

నాలుగు, మంత్రివర్గ నియామకం అధ్యక్షుని చేతులమీదుగానే జరిగాలనే ఆ నియమాన్ని పార్లమెంటు ఆమోదించి దగ్గువపరచవలసివుంటుంది.

నవసమాజస్థాపన: కార్మికుల బాధ్యత

కేంద్ర కార్మికమంత్రి వి. వి. గిరిగారి ఉద్బోధ

అహ్మదాబాదు, జూలై 5: ప్రజాస్వామ్య ధర్మవిహితమైన కార్మిక సంఘాలు ఉనికివల్ల ఇండియాలో నవ సమాజనిర్మాణ స్థాపన సాధ్యం కాగలదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరి నేడుఇచ్చట టెక్ స్టయిలు కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఒక సభలో మాటలాడుతూ అన్నారు.

దేశంలో ప్రతి పౌరుడికి తనికకు తగిన అవకాశాలువుంటే ఒక నవసమాజాన్ని ప్రతివ్యక్తికీ స్వాతంత్ర్యం ప్రాతిపదికగ మనం నిర్మించవ ప్రయత్నిస్తున్నాం వ్యక్తి స్వాతంత్ర్యం నాశనం కాకుండా ఈ మార్పిన సమాజాన్ని నిర్మించ మనం యత్నిస్తున్నాం అని ఆయన అన్నారు.

భర్త రెండో పెళ్లికి ఐదు నిండు ప్రాణాలు బలి!

మెంగుళూరు, జూలై 5: భర్త రెండో వివాహం చేసుకోవడంవల్ల అందని భార్య మనోరమ (26 ఏండ్ల యువతి) నిండుగుడి పిల్లలతోవహా నేడు ఆత్మహత్య చేసుకొన్నది. రాత్రి రెండు గంటలవేళ మనోరమ ఇంటిలో కనిపించలేదు. ఉదయం 6 గంటలకు వ్యాకులమానసురైన ఆమె భర్తకు ఒక పుత్రరం కనిపించింది. తాను తన నలుగురు పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆ పుత్రరంలో ఆమె తెలియజేసింది. ముగ్గురు పిల్లలు, మూడు నెలల పంటిపిల్ల, నాలుగేండ్ల పిల్లవాడు, మూడేండ్ల పిల్లవాడు దగ్గరవున్న ఒక కోనేటిలో చల్చి పడివున్నారు. మనోరమ, ఆమె 7 ఏండ్ల కుమార్తె దగ్గరవున్న మరొకకోనేటిలో దిల్చి పడివున్నారు. మనోరమ భర్త రెండో వివాహం చేసుకోవడమే ఈ దుర్ఘటనకు కారణమని మరణ కారణ విచారణసమయమున వెల్లడి అయింది. సంసారసుఖం లేకపోవడంవల్ల నలుగురు పిల్లలను కోనేటిలో పారవేసి ఆమె ఆత్మహత్య చేసుకున్నదని వంచాయతీదార్లు అభిప్రాయపడ్డారు.

మొసాదిక్ రాజీనామా

కొత్తమంత్రివర్గం పర్షియన్ ప్రజల అభిమతి ప్రకారం నడుచుకోవాలని ఉద్బోధ

టెహరాన్, జూలై 5; రాజ్యాంగ నియమాలను అనుసరించి ప్రధానమంత్రి మహమ్మద్ మొసాదిక్ తన మంత్రివర్గం తరఫున ఈవేళ రాజీనామాను పర్షియా రాజుకు సమర్పించాడు.

పార్లమెంటు తాలూకు ఉభయశాసనసభలూ కలిసి "ఫలానా వ్యక్తిని నూతన ప్రధానిగా నియమించవలసిందిని" పాకు త్వరలోనే వోటింగు ద్వారా సిఫార్సు చేస్తాయి.

ప్రధానమంత్రి మొసాదిక్ తన రాజీనామాఅనంతరం రేడియో ప్రసంగం చేస్తూ, "దేశంలో ఏర్పడబోయే నూతన ప్రభుత్వం ఎట్టిదైనా, దానికి తాను ప్రధానమంత్రి అయినా కాకపోయినా, అది ఇరాన్ ప్రజల అభిమతాలకు అనుగుణంగా వ్యవహరించవలసివుంటుందనీ, ఇరాన్ విదేశీ ప్రభుత్వాలకు లొంగి ఒంగి సలాములు చేసే రోజులు ఎప్పుడో గతించాయనీ హెచ్చరిక చేశారు ప్రపంచంలో వలస రాజ్యాలశకం అంతమైపోయింది. పశ్చిమ రాజ్యసమితి ప్రణాళిక ధర్మమా అని పెద్దదేశాలు చిన్న దేశాలనుకొల్లగొట్టేందుకు యిక అవకాశం లేదు. ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ తాలే దార్లు పన్నుతున్న కుట్రలకు ఇరాన్ ప్రజలు లొంగిపోగూడదని దానిని మొసాదిక్ హెచ్చరించాడు. ఇరాన్ పార్లమెంటుసభ్యులు 37 మంది అనగా మొత్తం సభ్యులలో సుమారు సగం మంది, డా॥ మహమ్మద్ మొసాదిక్‌నే మళ్ళీ ప్రధానమంత్రిగా ఎన్నుకోవాలని కోరుతూ నేడొక ప్రకటన జారీ చేశారు బలపరాజ్య విధానాన్ని కొనసాగించాలని చూస్తున్న కొందిమంది విద్రోహులు ఈ పదవిని ఇతరులకు కట్టిబెట్టాలని కుట్రలు పన్నుతున్నట్లుగా ఈ ప్రకటనలో ఆరోపించబడింది.

డావూమోంటీజాతీ నాయకత్వాన పెరియాలో నేషనల్ సోషలిస్టుపార్టీ అనే ఒక కొత్తపార్టీ బయలుదేరింది ఈ నేషనల్ సోషలిస్టుపార్టీ కార్యక్రమానికి పూర్వం జర్మనీలో ఈ నాజీలు అవలంబించిన కార్యక్రమానికి తేడా ఏమీలేదు. ఈ పార్టీ పెర్షియాలో ప్రజాస్వామ్యాన్నీ కమ్యూనిజాన్ని కూడా రూపుమాపడానికి కంకణం కట్టుకున్నది.

మద్రాసు, జూలై 5: మద్రాసు గవర్నరు తెమెనివారణ నిధిని ఇంతవరకు రు. 1,00,419-2-0 జూలై 1 వ తేదీవరకు వసూలైనవి.

జర్మనీ స్వాతంత్ర్య రక్షణకు రష్యా హామీ

అవసరమని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ప్రకటన

మ్యూనిచ్, జూలై 5: ప్రాక్పశ్చాత్యాల మధ్య సైహమ్యాలు తొలగిపోవాలని తిమంతిగా వాంఛిస్తున్న దేశం ప్రపంచంలో మరొకటి లేదనీ, జర్మనీ సమస్యను గురించి అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరగాలని తాము కోరడానికి ఇదే కారణం అనీ పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డా॥ కున్రాడ్ ఎడెనార్ ఈవేళ యిక్కడ ఉద్ఘాటించాడు.

స్వాతంత్ర్యాన్ని రష్యా జర్మనీ అపహరించడానికి ప్రయత్నించదనే హామీ ఒకటి ముందుగా నాకు లభించాలి. రష్యా ఇట్టి హామీ ఇవ్వకపోతే అగ్రరాజ్య చతుష్టయ సమావేశం జరిపి ప్రయోజనం లేదు." అగ్రరాజ్య చతుష్టయ సమావేశానికి చాన్ ఒడంబడికలు అడ్డురావనీ, పార్లమెంటు వాటిని తాత్కాలికంగా ఆమోదించవచ్చునని, ఆయన అన్నారు.

పాశ్చాత్య రాజ్యాలు రష్యాకు ప్రత్యుత్తరం వ్రాయటంలో యూరప్ జర్మనీకి సంబంధించిన యోగక్షేమాలను మనస్సులో పెట్టుకోవాలి వాటికి ఏవిధంగాను భంగం కలగకుండా జాగ్రత్త వహించాలి." అని ఆయన హెచ్చరించారు.

నేపాల్ భారతదేశాల పరస్పర స్నేహసంబంధాలు

సలహాసంఘ ప్రారంభోత్సవసభలో త్రిభువనమహారాజా ఉద్ఘాటన

ఖట్మాండు, జూలై 4: ఇటీవల కొత్తగా నెలకొల్పబడిన అడ్వైజరీ అసెంబ్లీలో నేపాలురాజు త్రిభువన్ ఈవేళ ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇండియా, నేపాలులు ఒక దానికొకటి చేదోడు వాదోడుగావుంటూ ఎంతో అన్యోన్యతతో మెలగుతున్నా యని అన్నారు. నేపాలు ఇండియాకు ధాన్యాదులను సప్లయిచేసి కష్టకాలంలో చాలా ఆదుకుంది. ఇటీవల ఇండియా కూడా నేపాలుకు అనేక విధాల సహాయపడుతోంది ఈ సందర్భంలో, నేపాల్ సైనిక వ్యవస్థను పునర్నిర్మించటంలో భారతీయ మిలిటరి రాయబార వర్గం చేస్తున్న కృషిని త్రిభువన్ మహారాజు ఎంతో శ్లాఘించారు.

నేపాలులో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రాతిపదికగానూ అడ్వైజర్ అసెంబ్లీ ఏర్పాటు చేయబడిందనీ మొదటి పట్టీలు తయారు కాగానే, రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు జరిపించగలవనీ, ఆయన హామీ ఇచ్చారు.

నేపాలు వైశాలమధ్యను నేపాలు టిబెట్లు మధ్యను అనాదిగా వున్న సౌహార్ద సంబంధాలను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ కాంగ్రెస్ కార్యవర్గంలో సమగ్రచర్చ

సంజీవరెడ్డిగారి అధ్యక్షతను విజయవాడలో సమావేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, జూలై 6: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకార్యవర్గము ఇవాళ ఇక్కడ ఆంధ్రరత్న భవనంలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై, ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారపూర్వకంగా నిలబెట్టిన కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణచర్య తీసుకొనుటగూర్చి సమగ్రంగా చర్చించారు. కాని కమిటీఇదమిత్థమైన నిర్ణయం ఏమీచేయలేదు.

మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ కె. వి. స్వామిగారు "మదరాసు నగరములో కూడా చేరిన ఆంధ్ర రాష్ట్రమును నిర్మించాలని" కోరుతూ వున్న ఒక తీర్మానమును ఇవ్వాళ సాయంత్రం జరిగే కార్యవర్గ సమావేశంలో చర్చించే నిమిత్తం పెట్టినట్టు ఇచ్చినట్లు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపారు.

ఈ తీర్మానమును బలపరుస్తూ మరో అయిదుగురు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఆర్. నాథమునిరెడ్డి (చిత్తూరు) సంబా నారాయణప్ప (అనంతపురం) మిస్సుల సూర్యనారాయణమూర్తి (విశాఖపట్నం) లోకి రెడ్డి (బెల్లారి) డి. వెంకటరత్నం (కర్నూలు) గాట్లు సంతకం చేశారని కూడా డా॥ స్వామిగారు అన్నారు. మదరాసు నగరం స్వతహాగా ఆంధ్ర ప్రాంతంలో అంతర్భాగ మైనందున మదరాసు నగరము చేరిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును తీర్మానం కోరుతోందని ఇందువలన ఆంధ్రులలో మదరాసు నగరం విషయమై ఏకాభిప్రాయం కావాలనే పెద్దలూ కోరిక నెరవేరుతుందని వారన్నారు.

నేటి సమావేశమునకు 15సుమారు కార్యవర్గ సభ్యులు ప్రత్యేకాహ్వానం పైహాజరైన 15 సుమారులో గ్రామాభివృద్ధి మంత్రి శ్రీ పట్టాభిరామారావు, శ్రీ కళాపెంకటరావు, శ్రీ మొసలికంటి తిరుమలరావు, శ్రీ కల్లూరి చంద్రమౌళి శ్రీ అలపాటి వెంకట్రామయ్య ప్రభృతులు వున్నారు.

బ్రహ్మాండమైన చేప

కాలికట్, జూలై 5. తిమింగల జాతికి చెందిన ఒక బ్రహ్మాండమైన చేప మెంగీ తీరమున కావలదొరికిందని ఉత్తర మలబారు నుండి వార్త వచ్చింది దాని నిడివి 14 అడుగులు తూకం 640 ఎల్.బి. పౌనులు. దాన్ని కోసి 168 రూపాయిలకు అమ్మారు. దాని తలకాయను మార్కెటుకుతీసుకు వెళ్ళడానికి 10మందిని నియోగించారు.

కాశ్మీర్ రాజధానిలో భూకంపం

శ్రీనగర్, జూలై 5: నేటిరాత్రి 11 గంటల సమయమున తీవ్రమైన భూకంపము శ్రీనగర్‌ను అల్లలనాడించినది. ఒక నిమిషంసేపు భూమికంపించింది. కొన్నిప్రాంతాల్లో ప్రజలు భయభ్రాంతులై తమ నివాసములనుండి బయటికి వచ్చారు.

'మద్రాసు విషయం పట్టుపట్టకపోతే ఆంధ్రులకు రాష్ట్రం ఖాయం'

కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుని అభిప్రాయం

సికింద్రాబాదు, జూలై 5; "ఆంధ్రులు ఏకాభిప్రాయానికి రాగలిగి మద్రాసు నగరాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చమని పట్టుబట్టకపోతే, ఆంధ్రరాష్ట్రంయీరోజుల్లో వస్తుంది," అని కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పగారు, యు పి. ఐ విలేఖరితో చెప్పారు. 'ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి సంబంధించిన వారం తాతమలో తాము ఒక అంగీకారానికి వచ్చినట్లయితే, ప్రధాన మంత్రి నెహ్రూ, రాష్ట్ర నిర్మాణానికి చర్య తీసుకోనేందుకు సుముఖంగా ఉన్నారు. అనినిజలింగప్పగారులన్నారు.

"కాంగ్రెసు కమ్యూనిస్టులు మద్రాసునగరాన్ని ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలని అడుగక పోయినా. ప్రకాశంగారు మాత్రము మద్రాసు ఆంధ్రలో చేరాలని అంటున్నారు. ఆయనను నిర్లక్ష్యం చేయడానికి వీల్లేదు. ఏమైనా, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి మద్రాసు నగరమే ప్రబల బంధకమైంది."

"కర్ణాటకులు ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అడ్డురారు. ఆంధ్రతో పాటు కర్ణాటక రాష్ట్రాన్ని నిర్మించాలని కూడా అడుగరు. అయితే భాషా సిద్ధాంతంపై రాష్ట్రాల పునర్విభజన త్వరగా జరపాలని మాత్రం భారత ప్రభుత్వాన్ని అడుగుతారు" అని కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు.

నిడదవోలు సోషలిస్టు ప్రజాపార్టీల సభ

నిడదవోలు, జూలై 3: గొట్టుముక్కల రామచంద్రరాజు, యిందుకూరి సత్యనారాయణరాజు, (ప్రజాపార్టీ) యీరంకి సత్యనారాయణ మూర్తిగార్లు (సోషలిస్టు) కలసి సోషలిస్టు ప్రజాపార్టీల జండాలతో నిన్నరాత్రిగ్రామ మంతియూ, ఆంధ్రరాష్ట్రమునుగూర్చి నినాదములు చేయుచూ, పూరేగింపు జరిపారు. గాంధీ విగ్రహమువద్ద స్థానిక సోషలిస్టు ప్రముఖులు శ్రీ మేకినామూరు పాపాయి గారధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో, శ్రీ యిందుకూరి సత్యనారాయణరాజు, గొట్టుముక్కల రామచంద్రరాజు, యీరంకి నారాయణమూర్తిగార్లు, ఆంధ్రరాష్ట్ర స్థాపనావశ్యకతను, కాంగ్రెసు ప్రభుత్వ వ్యతిరేక ధోరణిని, స్వామి సీతారాంగార్ల కృషిని గూర్చి ఉపన్యసించారు అనంతరం ఆంధ్రరాష్ట్ర స్థాపనకు పూరూర సత్యాగ్రహులు తియారుకావలెనని విజ్ఞప్తి చేశారు.

ఐక్య కర్ణాటక సాధనకు ప్రయత్నం

కర్మార్కర్ హితవు

హైదరాబాదు, జూలై 5. హోరండ కన్నడిగ మహాసభ పంచమ వార్షికోత్సవ సందర్భంలో మాటలాడుతూ కేంద్ర విద్యామంత్రి శ్రీ కర్మర్కార్ కన్నడులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ముఖ్యమైంది ఐక్యకర్ణాట నిర్మాణ సంబంధం అయినదని నేడిచ్చట ఉద్ఘాటించారు కన్నడులు కొంతకాలంగా ఓపికతోను, కొంత తెలివి తేటలతోను వర్తిస్తి, దీన్ని సాధించడం చాలా తేలికఅయిన విషయం అని గూడా ఆయన అన్నారు.

ఈ సభకు శ్రీ డి. ఆర్. కెంద్రే అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు ఈసభను ప్రారంభించారు.

భాషారాష్ట్రవాదుల మహాసభ

ఆగస్టు 15 న అమ్రోతీలో

న్యూఢిల్లీ, జూలై 6. భాషారాష్ట్రాల మహాసభ ఆగస్టు 15 వ తేదీన ప్రారంభమై మూడురోజులపాటు మధ్యప్రదేశ్‌లో అమ్రోతిలో జరగనలదని తెలుస్తున్నది. ఈ సభ సంయుక్త కర్ణాటక మహాసభవారి ఆధ్వర్యంలో జరుగుతున్నది.

ఈ మహాసభకు డా॥ లంకసుందరం అధ్యక్షతవహిస్తారు. ఏపార్టీ ప్రమేయంలేకుండా ఇది ఏర్పాటుచేయబడుతున్నది. మహారాష్ట్ర, ఆంధ్ర, కర్ణాటక, కేరళ, బెంగాలు, బీహారులనుంచి దీనికి డెలిగేట్లు వస్తారు.

సెకండరీ విద్యాసంస్కరణ సంఘానికి డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ గారి అధ్యక్షత

న్యూఢిల్లీ, జూలై 6 సెకండరీ విద్యావిధాన పరిశీలన సంఘానికి మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ లక్ష్మణస్వామి మొదలియార్‌ను భారతప్రభుత్వం అధ్యక్షుడుగా నియమించినట్లు నేడు అధికారప్రకటన వెలువడింది.

ఈ సంఘంలో ఇంకా ఆరుగురు సభ్యులు వుంటారు. వీరిలో ఇద్దరు విద్యావిధానంలో నిపుణులైన విదేశీయులై వుంటారు. కేంద్రవిద్యాపరిషత్తు ప్రిన్సిపాల్ ఎ.ఎన్ బాసుగారు సభ్యులుగావుండి సంఘకార్యదర్శిగా వ్యవహరిస్తారు.

విద్యార్థులలో నాయకత్వ లక్ష్యాలను అభివృద్ధి చేయడానికి మార్గమేమిటి, సెకండరీ విద్యావిధాన లక్ష్యాలు, ఎవిధంగా వుండాలనే విషయాలను ఈ కమిషన్ నిర్వచిస్తుంది. సెకండరీ విద్యాభ్యాసానికి ఎలాంటి విద్యార్థులను ఎన్నుకోవాలన్నది కూడా ఇది పరిశీలించే మరొకఅంశం ఈ విద్యావిధాన కాలపరిమితి ఎంతై వుండాలి, ఏ సిలబస్‌ను అనుసరించాలో కూడా సభ్యులు నిర్ధారణచేసి సిఫార్సు చేస్తారు. జాతీయభాష అయిన హిందీస్థానాన్ని ఏరీతి నిర్ణయిస్తారు.

గఫార్‌ఖానుని విడుదల చేయాలి

అహ్మదాబాద్, జూలై 5: అహ్మదాబాద్ ఫాక్తూన్ జిర్గా-ఐ-హింద్‌వారు నేడు ప మా వేళ మైఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానును నిరవధికంగా నిర్బంధించి వుంచడాన్ని గూర్చి అధిక్షేపణ తెలియజేస్తూ, ఫాక్తూనిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వంవారు బాద్షాఖాన్ విడుదల నిమిత్తం ఉద్యమాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తిచేశారు.

రైల్వేఉద్యోగులభత్యాన్ని జీతంలో చేర్చే సమస్య

కమిటీ సభ్యత్వానికి జయప్రకాశ్ నిరాకరణ

పూనా, జూలై 6: రైల్వేఉద్యోగం గిరాకీ అలవెన్సులో యింతభాగం ప్రభుత్వోద్యోగుల జీతంలో కలిపి వేయాలో నిర్ణయించేందుకు గాడ్గిల్ గారి అధ్యక్షతను యేర్పడుతున్న కమిటీలో సభ్యుడుగా వుండాల్సిందని తనకు వచ్చిన ఆహ్వానాన్ని తాను నిరాకరించినట్లు రైల్వేపనివారి ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు నేడు యిక్కడ తెలిపారు తనిచర్యకు కారణాలు తెలుప ఆయన నిరాకరించారు.

రైల్వేపనివారి సమస్యల పరిష్కారం

జులై 11 న ఢిల్లీలో సభ

మద్రాసు, జూలై 5: పరిష్కారం కాకుండా మిగిలివున్న రైల్వేపనివారి సమస్యలను చర్చించి పరిష్కరించడానికి జూలై 11, 12 తేదీలలో ఢిల్లీలో రైల్వే పనివారి ప్రతినిధులతోను, ప్రభుత్వ ప్రతినిధులతోను కూడినసభ జరుగుతుందని రైల్వే పనివారి ఫెడరేషను కార్యదర్శి శ్రీ గురుస్వామిగారు తెలిపారు. రైల్వేపనివారి సమస్యలను పరిష్కరించడానికి రైల్వేశాఖవారు పనివారి ప్రతినిధులతో అనేక సభలు జరుపుతున్నారు. 14 అంశాల కార్యక్రమం చర్చలకు ప్రాతిపదికగా వుంటుంది.

జయప్రకాశ్ నిరాహారదీక్ష

రెండు వారాల సమాప్తి

పూనా, జూలై 5. పోలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ నిరాహారదీక్ష జయప్రదంగా శాంతంగా సాగుతున్నది.

శ్రీ జయప్రకాశ్ నిరాహారదీక్ష వహించి రేపటికి రెండు వారాలు నిండుతాయి అప్పుడు ఈ వారంలో ఆయన ఆరోగ్యం ఏవిధంగా వున్నదీ ఒక బులిటెన్ ప్రకటింపబడుతుంది.

ఫక్తూన్ గ్రామంపై పాక్ విమాన దాడి

కాబూల్‌కు జేరిన అధికార వర్తమానం

కాబూల్, జూలై 6: కేంద్ర ఫక్తూనిస్థాన్‌లో వజీర్ స్థాన్‌లో వున్న వాగర్ అన్న గ్రామంమీదకు పాకిస్థాన్ సైన్యాన్ని పడిపించినట్లు అప్పట విడిపివున్న ఫక్తూన్ వాలంటీర్లమీద ఈ సైన్యం కాల్పులు సాగించినట్లు అధికారికంగా ఇచ్చటకుచేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ పాకిస్థాన్ సైన్యం కాల్పులు సాగిస్తూవుండగా, సైమంచి రెండు పాకిస్థాన్ విమానాలు ఈ గ్రామంమీద బాంబులు పడిలాయి పాకిస్థాన్ సైన్యం ఇచ్చట మూడు ఇళ్లను నాశనం చేసి, ఆరు పశువులను చంపి పనస్కు వెళ్లిపోయింది. ఫక్తూనులు ఎవరికి ముప్పు కల్గలేదు.

ఎగుమతి వ్యాపార వ్యాప్తి అవసరం

హైద్రాబాదు వాణిజ్యమండలిలో కర్మర్కర్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైద్రాబాదు, జూలై 5: దేశం యొక్క ఎగుమతివ్యాపారం దేశంలో అన్ని భాగాలమీది సమంగా వ్యాప్తిని చెందేవిధంగా సాగేటట్లు చూసేందుకు అనువైన మార్గాలను ఇండియా ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుందని కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ కర్మార్కర్ నేడిచ్చట హైద్రాబాదు వాణిజ్య మండలివారు ఇచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

ఈ పరిస్థితులు వన్నింటిని కేంద్రం జాగ్రత్తగా ఆలోచించవలసి వుంటుందని, ప్రస్తుతం ఇట్టి విధానాన్ని అనుసరించడానికి కొన్ని ఇబ్బందులు వున్నాయని ఆయన చెప్పారు. 'ఈ ఎగుమతి వ్యాపారం వ్యవహారాన్నంతా రాష్ట్ర ప్రభుత్వాలపరం చేసినా, ఇట్టి ఇబ్బందుల వారుగూడా ఎదుర్కొనవలసి వస్తుందన్నారు.

ప్రభుత్వాలు వాణిజ్యసంఘాలు ఒకరిని ఒకరు తెలుసుకుంటూ వుండాలన్న సూచనకు ప్రత్యుత్తరం ఇస్తూ, వ్యాపారం పరిశ్రమలు, అన్నీ ఒకరోజున వాటి సంగతులు అని చూచుకోగలస్థితి ఏర్పడుతుంది. అప్పుడు ప్రభుత్వ ప్రమేయం ఏమీ వుండదు. పూర్తికి పెల్లి పెద్దలాగా వుంటుంది. అయితే ఈ లోపల పరిశ్రమలు తప్పుదారుల్లో పడితే వాటిని సరిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది అని ఆయన అన్నారు.

అనంతరం భారతదేశంలో పరిశ్రమ అభివృద్ధి విషయంలో హైద్రాబాదు ప్రముఖపాత్రను నిర్వహించ గలదని, నిర్వహించవలసి వున్నదని అంటూ ఆయన తన ఉపన్యాసాన్ని ముగించారు.

ఈ విందుకు శ్రీ ఎస్. నిజలింగప్ప, డా॥ మేల్‌కోటే, స్వామి రామానందతీర్థా, ఇటాలియా ప్రభృతులు హాజరైనారు.

పాకిస్తాన్-భారతదేశాల సరిహద్దు

త్వరలో తాత్కాలిక నిర్ణయం

షిలాంగ్, జూలై 5: మాటి మాటికి జరుగుతున్న పరిహద్దు సంఘర్షణలను ఆపివేయడానికిగాను గోల్పారా ఇండియా) రంగ్‌పూరు(పాకిస్థాన్) జిల్లాల మధ్య ఒక పరిహద్దుగీటును, తాత్కాలికమైనదానిని, త్వరలో నిర్ణయిస్తారు. ఈ తాత్కాలిక పరిహద్దును నిర్ణయించడానికిగాను అస్సామ్, బెంగాలులు కమిషనర్లు పరిహద్దులకు బయలుదేరి వెళ్లుతున్నారు. స్థిరమైన పరిహద్దు నిర్ణయము ఈ భయదేశాల అంగీకారంతో తరువాత జరుగుతుంది. వానాకాలం వెళ్లిపోగానే సర్వేపని ప్రారంభమవుతుంది.

హైదరాబాదు ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసన్

కెంగుటూరు, జూలై 5: హైదరాబాదు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమించడానికిగాను మైసూరు ప్రభుత్వం వారు రెవెన్యూ కమిషనరు శ్రీ కె. శ్రీనివాసన్ ఐ. ఏ. ఎస్ సేవను భారత ప్రభుత్వపరం చేశారు ఆహార సప్లయిల డైరెక్టరు ఎస్. మాధవరావుగారు రెవెన్యూ కమిషనరుగా నియమితులైనారు. ఇండియా కాఫీ బోర్డులో వున్న శ్రీ వి. పంతటాచార్‌ను రప్పించి ప్రభుత్వంవారు ఆయనను వాణిజ్య పరిశ్రమల శాఖ డెప్యూటీ డైరెక్టరుగా నియమించారు.

న్యూఢిల్లీ, జూలై 5. భారత రైల్వేలలో పైతరగతుల ప్రయాణీకుల వాకర్ల పెట్టెలను తొలగించే నిర్ణయం జరిగిందని నేడు యిక్కడ వెల్లడి అయింది. "ఎరికొత్త స్విస్ రైలు పెట్టెల ఉపయోగం హెచ్చినప్పుడు క్రమేపీ ఈ నిర్ణయాన్ని అమలుచేస్తాము" అని ఉత్తర రైల్వేఅధికారులు తెలిపారు.

ప్రాంతీయ భాషల్లో హైదరాబాద్ ప్రభుత్వ వ్యవహార నిర్వహణ

హైదరాబాద్, జులై 4: "హైదరాబాద్ ప్రభుత్వ శాఖలు తమ ఉత్తరప్రత్యుత్తరాలను ప్రాంతీయ భాషలలోనే జరపాలని ఉత్తరువు చేయబడ్డది" అని హైదరాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు నేడు శాసనసభలో వెల్లడించారు.

జిల్లాలలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ సాధ్యమైనంతవరకూ ఉత్తరప్రత్యుత్తరాలను ప్రాంతీయ భాషలలోనే జరిపేట్లు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన తెలియజేశారు.

జిల్లాలో స్థానిక భాషలు తెలిసిన వారిని ఉద్యోగులుగా నియమించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ, ప్రాంతీయ భాషల్లో ఒకటయినా వచ్చి ఉండాలని ఉత్తరువు చేయబడ్డదనీ బిందూగారు వివరించారు

హోరనాడు కన్నడిగ సమావేశం

హైదరాబాద్‌లో డా॥ మేల్కోటే ప్రారంభం

హైదరాబాదు, జులై 5: ప్రస్తుతం హోరనాడు (లాష్ట్రేతర) కన్నడిగ సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభ మయింది. హైదరాబాదు ఆర్థిక మంత్రి డా॥ మేల్కోటే పతాకాన్ని ఎగరవేశారు.

వివిధ ప్రాంతాల్లో నివసించే కన్నడిగలంతా తమ స్వరాష్ట్రంతో సాంస్కృతిక సంబంధాలు పెట్టుకుని అభివృద్ధి పొందుతూ ఉండాలని ఆయన ఉద్బోధించారు. ఇతర ప్రాంతాల్లో కన్నడిగలు ఎక్కువగా ఉన్నచోట్ల తమ పిలలకు కన్నడం నేర్పే నిమిత్తం పాఠశాలలను ఏర్పాటు చేసుకోవాలనీ కన్నడిగలు—రాష్ట్రేతర కన్నడిగలు ఈ సమ్మేళనను బలపరిస్తే తమను తాము బలపరుచుకో గలుగుతారనీ ఆయన ఉద్బోధించారు.

నదుల నీటిమట్టాలు

మద్రాసు, జులై 4: రాష్ట్రంలోని పరులు, జలాశయాలలో నీటిమట్టాలు. పెరియార్ (జూలై 3) 24.1 అడుగులు పాపవాశం (జూలై 2) 70.5 అడుగులు. కృష్ణా (జూలై 2) 2 8 అడుగులు. గోదావరి (జూలై 3) 1 2 అడుగులు. పెట్టూరు (జూలై 4) 49 0అడుగులు.

ప్రకటన

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ ప్రెస్ అప్యూరెన్సు కం. లిమిటెడ్ యొక్క వినియోగదారులకు తెలియజేయునదేమనగా నెం.783850/832988/904562 పోయినవనియు, వదరు ఎట్టాలను రద్దుచేయుచూ వీటి వరెండరు విలువను, తేదీనుండి ఒక నెలలోగా మావద్ద అడీషనల్ దాఖలు చేయుటకనేనేత్వ అమ్యూరు చేసిన వారికి చెల్లించబడునని ఇందుమూలంగా నోటీసు యివ్వడమైనది పైన తెల్పిన వ్యవధి అయిపోయిన తర్వాత క్లెయిములన్నియు వ్యర్థమైనవిగ పరిగణింపబడును (సం) ఎల్.ఎస్ వైద్యనాథన్, మేనేజరు బొంబాయి, 7.7.52.

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్లుపోయినవి

ఈ క్రింద వివరించబడిన డాక్యుమెంట్లు ఆయా స్టేషనులలో కనుబడకుండా పోయినట్లు తెలియుచున్నవి గావ వాటిని ఎవరు మైనప్పకృతమలకు వుపయోగింప కూడదని హెచ్చరించడమైనది.

(1) ఒరైదుల్లా గంజ్ - పారన్ లగేజి టిక్కెట్టు బుక్కు నెం 435; పోలియో నెం 100 లో రశీదు పాయిల్, (2) అర్జీలోకల్ "బుకింగ్" పార్సిల్ పే బిల్ బుక్కు నెం 2720; పోలియో నెం 100 లోని రశీదు పాయిలు. (3) బర్నీ - పారన్ "బుకింగ్" పార్సిల్ పే బిల్లు బుక్కు నెం 6 05; పోలియో నెం 250 లో గార్డు & రసీదు పాయిల్సు; (4) కందాల పారన్ మోటారు కారు టిక్కెట్టు బుక్కు నెం 11, పోలియో నెం 1 లో రికార్డు & గార్డు పాయిల్సు; (5) పోలాపూరు - పారన్ "బుకింగ్" పార్సిల్ పే బిల్లు బుక్కు నెం 177; పోలియో నెం. 23, 83&93 లో గార్డు & రశీదు పాయిల్సూ పోలియో నెం 24 84, 94 లో రికార్డు పాయిల్సు; (6) కర్వా మమెర్పురు - పారన్ హెచ్ పి & డాగ్ టిక్కెట్టు బుక్కు నెం 1217; పోలియో నెం 26 లో రశీదు పాయిల్. (7) లోపార్. పారన్ ఎక్సెస్ ఫేర్ రశీదు పుస్తకము నెం. 2881. పూర్తి పుస్తకము-ఉపయోగించనిది - (8) తిల్లీ. లోకల్ ఎక్సెస్ ఫేర్ రశీదు బుక్కు నెం. 2487. పోలియో నెం 15 లో రికార్డు పాయిల్; (9) కర్జా; పారన్ ఎక్సెస్ ఫేర్ రసీదు పుస్తకము నెం. 4740. పోలియో నెం: 8 & 9 లో పాయిల్సు అన్నియు. (10) సికింద్రాబాద్ - (a) ఎక్సెస్ ఫేర్ టికెట్ బుక్కు: పోలియో నెం 62899 లో ఆర్డర్ & రసీదు పాయిల్ (b) పోలియో నెం 13739 లో రికార్డు పాయిల్; (11) వారంగల్ - ఎక్సెస్ ఫేర్ రశీదు పుస్తకము-పోలియో నెం 9/84300 నుండి 84349 లలో పాయిల్సు అన్నియు.

శాసనసభలో సభ్యులకు సంపూర్ణ స్వేచ్ఛ

మైసూరు శాసనసభ స్పీకర్ హామీ

బెంగళూరు, జులై 8: శాసనసభకు సంబంధించినంతవరకూ ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖకు ఏమీ సంబంధం లేదనీ, సభలో సభ్యులకు సంపూర్ణ స్వేచ్ఛ కలదనీ, దానిని కాపాడడం తమ బాధ్యత అని మైసూరు శాసనసభ స్పీకరు హెచ్ సిద్దయ్యగారు నేడు శాసన సభ్యులకు హామీ ఇచ్చారు.

కె. ఎస్. వాసన్ (కమ్యూనిస్టు) నిన్న, స్పెషల్ బ్రాంచి పోలీసు ఉద్యోగి సెవరినైనా శాసనసభలో సభ్యులను గమనిస్తూ ఇక్కడ జరిగే చర్చలను వ్రాసుకోవేందుకు అనుమతించారా అని అడిగారు దానిని పురస్కరించుకొని స్పీకరు నేడు పై హామీ ఇచ్చారు వాసన్ అడిగినదానినిగురించి శాసనసభ కార్యదర్శి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ను అడిగారనీ, అట్టి వుద్యోగి సెవరినీ ఆపనికై నియమించలేదని వారు చెప్పారనీ స్పీకరు చెప్పారు. అయితే పోలీసు ఉద్యోగి అయినంతమాత్రాన ఎవరినీ శాసనసభ కార్యక్రమం వీక్షించడానికి రాకుండా నిబంధించరాదని మా డా స్పీకరన్నారు.

కోలారు గనుల్లో ప్రమాదంపై వాయిదా తీర్మాన నిరాకరణ

కోలారు బంగారుగనులలో ఇటీవల సంభవించిన ప్రమాదంపై చర్చ జరగాలని వాసన్ ప్రతిపాదించిన దలచిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు నిరాకరించారు తీర్మానాన్ని స్పీకరు యాంశం నిర్దిష్టంగా లేదని నిరాకరణకు కారణం తెలిపారు.

వెయ్యిపైచిలుకు జనాభాగల ప్రతిగ్రామానికీ విద్యుచ్ఛక్తి

తాలూకా కేంద్రాలన్నిటికీ, వెయ్యి ఆ పైచిలుకు జనాభాగల ప్రతి గ్రామానికీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం ప్రభుత్వ కార్యక్రమమని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి టి సిద్దలింగయ్యగారు నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. "ఈ కార్యక్రమంలో ఇప్పుడు విద్యుచ్ఛక్తి సరఫరా గల ప్రదేశాలకు సమీపంలోని ప్రదేశాలకు ప్రాధాన్య మిస్తారన్నారు ఇంతవరకూ 511 గ్రామాలకు సరఫరా చేయడమైంది.

మరో ప్రశ్నకు జవాబుగా కూర్గుకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయమై ఒడంబడిక జరగలేదనీ, ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ అన్నారు.

కోలారు గనుల్లో ప్రమాదాలు

కోలారు బంగారుగనుల్లో తరచు ప్రమాదాలు జరుగుతూన్న ప్రాణనష్టం సంభవిస్తున్నదనీ, ఖర్చులు తగ్గించాలనే ఉద్దేశంతో మేనేజ్‌మెంటు రక్షణ ఏర్పాట్లు సడలించడమే ఇందుకు కారణమనీ ప్రభుత్వం ఇది గమనిస్తున్నదా అనీ కె. ఎస్. వాసన్ నేడు శాసనసభలో ప్రశ్నించారు.

హోం మంత్రి హెచ్. సిద్ద వీరప్ప ముఖ్య మంత్రి తిరుపతి జవాబిస్తూ, ప్రమాదాలు సంభవిస్తున్నందుకు ప్రభుత్వం విచారిస్తున్నారనీ, అయితే వాటికి సభ్యుడు చెప్పినవి కారణాలని తాము అనజాలమనీ అన్నారు. కొన్ని చోటు పరిశీలించవలసివుంది గనులు నిర్వహించే కంపెనీలు ప్రభుత్వంతో చేసుకొన్న ఒడంబడిక మరతులన్నిటినీ తప్పక పాటించేటట్లు ప్రభుత్వం శ్రద్ధవహిస్తారు గనులల్లో రక్షణఏర్పాట్లను పరిశీలించుటకు కమిటీని ఏర్పాటు చేయాలన్న సూచనను ప్రభుత్వం పరిశీలిస్తారు. అని మంత్రి గారన్నారు.

'ప్రస్తుత పన్ను విధింపు పద్ధతి మారదు'

ఈ రాష్ట్రంలో పన్ను విధింపు పద్ధతిని పరిశీలించేందుకు నియమించిన కమిటీ ప్రస్తుత పద్ధతినే స్వల్పమార్పులతో కొనసాగించవలసిందని అభిప్రాయపడ్డారనీ, కనుక మార్పుఏమీ జరగదనీ రెవిన్యూమంత్రి కడిదల్ మంజప్ప అన్నారు. 'ఇతర పన్నులు, సుంకాలు' పద్దుకు ప్రతిపక్ష సభ్యుడు ప్రతిపాదించిన కోతి తీర్మానంపై చర్చకు సమాధానంగా మంత్రి పైవిధంగాఅన్నారు.

ఆ పద్దుక్రింద రూ 3,08,000/- ఇరిగేషన్ పద్దుక్రింద రూ 66,08,000/- లు, ఇతర రాబడుల పద్దుక్రింద రూ. 24,88,000/- ఎరిపాలన పద్దుక్రింద రూ 5,30,200/- లు, మోటారువండ్ల చట్టం లెక్కలపై వార్జీలకు రూ. 4,66/- వేలూ నేడు శాసనసభలో ఆమోదింపబడినాయి.

కొత్తగూడెంలో కత్తిపోటు

కొత్తగూడెం, జులై 2 ఇక్కడి కల్లంగడి యజమాని గంగాప్రసాద్ సోదరుడు లక్ష్మీన్‌ను గతరాత్రి ఎవరో కత్తితో పొడిచారు అతడు తన అన్నగారి మిద్దెపైన నిద్రపోతుండగా ఇది జరిగిందట అతనిని కొలదిసేపు అస్పత్రిలో చేర్చారు. పోలీసులు ఆనుమానంపై ఒకనిని అరెస్టుచేసి, దర్యాప్తు సాగిస్తున్నారు.

కార్నివాల్ ఆటలవల్ల నష్టం

ఇక్కడి కార్నివాల్ ఆటలవల్ల చాలా మంది విపరీతంగా డబ్బు పోగొట్టుకొంటున్నారనీ, తమకు ఈ ఆటంటే ఇష్టంలేదనీ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు పుల్లయ్యగారు రచ్చారు ఈ ఆటలకు లైసెన్సు పొడిగించవద్దని పుల్లయ్యగారు డిప్యూటీ కలెక్టరుగారిని కోరారు

కాలరీస్ కార్మిక సంక్షేమఉద్యోగి ఎన్ రామచంద్రరావుగారు కార్నివాల్ ఆటలఫలితాలను వివరిస్తూ, వీటిని ఆపివేయవలెనని మేజిస్ట్రేటుకు సూచించారు. (స్వ వి)

గద్వాలలో దొంగతనాలు

గద్వాల, జులై 3: ఈ తాలూకా గ్రామాలలో రైలుస్టేషనుల దారులలో ప్రయాణీకులను తెదరించి దొంగతనాలు చేయడం ఇటీవల తగ్గి జూన్ నెల ఆఖరువారంలో తిరుగా మొదలైనవి.

ఆలంపూరు తాలూకా జిల్లాపురం నుండి మానవపాడు స్టేషనుకు రైలుకు వచ్చుటకని వచ్చుచుండిన ప్రయాణీకుని కొందరు దారిదోపిడిగాండ్లు కొట్టి వద్దనున్న రూ 20/-లు, వంటిమీద కిల్లా పంచ గుంజుకొనివోయినారు మరియిద్దరు ప్రయాణీకులను కొట్టి వద్దవున్న రైలుగార్టీ రూపాయిలు గుంజుకున్నారు ఇందులో ఒక ఆడమనిషి కూడ యున్నది ఉదండాపురంలో ఒక కురవవానియింట్లో సుమారు వయ్యి రూపాయల అస్తి దొంగలిందరబడినట్లు తెలియుచున్నది మానవపాడు స్టేషన్ వద్ద రైల్వే-కరోడ్గిరి అధికారుల భయపడిపోతున్నారు గద్వాల రైల్వే స్టేషన్-స్టేషన్ అధికారులు యింట్లు, కరోడ్గిరిశాక, పి. పబ్లు. డి. వారి యింట్లవాకిళ్లు చప్పిళ్లు చేయడం, రాత్రులందు కోజా రక్షణపడడం జరుగుచున్నదట. గద్వాలలో రెండు యింట్లలో దొంగతనాలు జరిగినవి. బంగారు వెలగల యితర సామానులూ పోయాయి

ఇవటి భాగ్యతగల కొందరు మున్సిపల్ సభ్యులు యీ ఉదంతాలపట్ల యీ విధంగా వ్యాఖ్యానించుచున్నారు. "గద్వాలలో రబీ కార్డ్ కాలంలో పెక్కు ఆరాజకాలు చేసిన కొన్ని శక్తులు మాటుమణిగియున్నవి. వీరు వుద్యోగాలలో కూడ వున్నారు. కొందరు గుల్లపుబండ్లు తోలుకొంటూ వున్నారు"

స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టరుగారు గద్వాలలో జరిగిన దొంగతనాల విషయంలో తీవ్రదర్యాప్తులు చేయుచున్నారు.

సేరీ రైతుల తొలగింపు

గద్వాల కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి పి. వి బాయుడుగారు ఇల్లా ప్రకటించారు: "గద్వాల అలంపూరు తాలూకాలలో యేండ్లు తరబడి నిస్తు చేస్తూ, స్వాధీనానుభవం కలిగిన సేరీరైతులను భూములనుండి వదలించుచున్నారు కాలువదారి కాపవము ప్రకారం కూడ సేరీ రైతులందరు రక్షితకౌలుదార్లు అయినారు. అట్టి సేరీ రైతులను బేదఖల్ చేసిన సందర్భంలో స్థానిక సంబంధాధికార్లకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ తక్షణ విచారణచేయక కేసులను పెండింగులో వుంచి అక్రమ కబ్జాదార్లకు అనుభవ అనుకూలాలు కలిగించుచున్నారు అక్రమ కబ్జాదార్లలో విక్రయ శాసనాలు చేసి, అట్టి వంతి డబ్బుతో తీసుకొని భూములను విక్రయించుచున్నారు. ఈ వర్యల విషయమై ప్రభుత్వము శ్రద్ధవహించి రైతులకు న్యాయం కలిగించాలి

గద్వాలలో యీ సంవత్సరం తిరుగా వనమహోత్సవ కార్యక్రమాలు జోరుగా జరిగినవి. తాలూకా అధికార్లు ఒకవంక వనమహోత్సవాలు చేస్తూ వేరొకవంక యీ తాలూకాలలో అడవి ప్రాంతం నిర్మూలనమూతున్నా గమనించడము లేదు-ఆటవీ చౌకీదార్లను విచారిస్తే అడవి పరిహార్దు నిర్ణయం లేదంటున్నారు. (స్వ వి.)

వనపర్తి తాలూకాలోని దేవాలయముల దుస్థితి

భీలఘువాపురం, జులై 3: బి. నారాయణరెడ్డిగారిల్లా వ్రాశారు- వనపర్తితాలూకా కానాయపల్లి శ్రీరంగాపురం, అముదిబాకుల పెద్దగూడెం, కిష్టగిరి మొదలగు గ్రామాల దేవాలయములలో పూర్వము సంస్థానమువారి యాజమాన్యమున నిత్యపూజలు, ఉత్సవాలు జరుగుచుండెను కాని జాగీర్లు రద్దుకాగానే దేవాలయమునకు తీసివేసిన సంప్రాప్తం మైనదీ పూజారులు వేతనములు లేక ప్రభుత్వము తగుచర్యలు వహించి పునఃపూజలు క్రమముగా జరిపించు ఏర్పాట్లు చేయుదురని కోరుచున్నాము.

హైద్రాబాదు అసెంబ్లీ స్పీకరు రూలింగు

హైదరాబాదు, జులై 4: హైదరాబాదు శాసన సభాధ్యక్షుడు సైద్యాగారు నేడు సభలో ఒక సభ్యుడు మరొక సభ్యుడిని గురించి "మోసగించి"నట్లు నొప్పుటం సభ మర్యాదకు విరుద్ధమని రూలింగు ఇచ్చారు. అబ్కారీ చట్ట సవరణ బిల్లు మీద జరిగిన చర్చలో పి డి ఎఫ్. సభ్యుడు అవంతి రామరావు పవరణల పేరుతో ప్రభుత్వం మోసగించ చూస్తున్నదని అన్న సందర్భంలో ఈరూలింగు ఇవ్వబడ్డది.

శాసనసభ బిల్లును రెండోసారి ఆమోదించింది.

పాట్నా జిల్లా క్షామస్థితి

పాట్నా, జులై 5 పాట్నా జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆహార ధాన్యాలకు కొరత యేర్పడి 8 లక్షల మంది జనం అన్నార్తులైనారనీ, ఆహార ధాన్యాలపై కంట్రోల్సు తొలగించటంవల్ల నేమి, ప్రభుత్వం కరువుసహాయం ప్రారంభించటం వల్లనేమి పరిస్థితి ఇప్పుడిప్పుడు బాగుపడతోందనీ, పాట్నా జిల్లా మేజస్ట్రేట్ ఈ వేళ ప్రకటించాడు.

బళ్లారిలో కలరావ్యాధి ఉధృతం

14 గురి మరణం

బళ్లారి, జులై 6 బళ్లారిలో కలరావ్యాధి తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈవారంలో 63 మందికి వ్యాధిసోకింది. వారిలో 14 గురు మరణించారు. (పి టి. ఐ)

బస్సు ప్రయాణీకులపై సర్ చార్జి

రాష్ట్రమోటార్ యూనియన్ కాంగ్రెస్ విమర్శ

మదరాసు, జులై 3: ప్రభుత్వం బస్సు ప్రయాణీకులపై సర్ చార్జీ వేయదలచినందున, ఆ సొమ్మును బస్సు యజమానులద్వారా వసూలు చేయదలచినందున ఏర్పడిన తీవ్ర పరిస్థితిని గూర్చి మదరాసు ప్రావిన్షియల్ మోటారు యూనియన్ కాంగ్రెసు ఇవ్వాళ నూంటుగోడ్‌లోని యూనియన్ కార్యాలయంలో సమావేశమైనారు

సర్ చార్జి విధింపువలన రాష్ట్రంలోని బస్సు సర్వీసుల భవిష్యత్తుకు విపరీత పరిస్థితులు ఏర్పడగలవు గనుక జులై మూడవవారంలో ఈవిషయమై చర్చించుటకు రాష్ట్రంలోని బస్సు యజమానులందరిని సమావేశపరచుటకు నిశ్చయించి ఈలోగ తమ తమ సూచనలు పంపగోరుతూ తీర్మానం చేశారు

కోఆపరేటివ్ సూపర్వైజర్ల పరీక్షాఫలితాలు

మదరాసు, జులై 5: మద్రాసు రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ వారు యీ సంవత్సరం మార్చి నెలలో కోయంబత్తూరు, తంజావూరు, రాజమండ్రి, అనంతపురం కేంద్రాలలో జరిపిన కోఆపరేటివ్ సూపర్వైజర్ పరీక్షలో యీ దిగువ రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు ఈ సున్నపక్కన ఉన్న నెంబర్లు సప్లిమెంటరీ విద్యార్థులవి.

ప్రథమ శ్రేణి :—4296 97 4881 4423 35 37 38 43 47 59 63 68 71 81 86 88 92 4518 15 20 44 68 66 92 94 4600 07 08 80 88 75 76.

ద్వితీయ శ్రేణి :—4277 79 టు 81 85 88 89 93 టు 95 98

4802 05 టు 09 18 టు 15 18 20 24 25 28 32 టు 39 44 టు 46 48 51 టు 58 56 టు 59 63 65 టు 68 71 టు 78 75 77 78 80 83 85 టు 88 90 98 టు 4400.

02 టు 05 08 టు 11 14 టు 16 18 20 టు 22 24 టు 29 33 34 39 టు 42 44 టు 46 48 టు 58 60 టు 62 64 టు 67 69 70 72 టు 74 76 77 79 80 82 టు 85 87 90 91 98 94 96 టు 4500.

4508 05 టు 07 09 టు 11 14 16 18 19 21 టు 23 25 27 29 30 32 టు 35 37 టు 43 45 టు 62 65 67 68 70 టు 74 76 78 టు 81 83 టు 86 88 టు 91 95 96 99.

4601 టు 06 09 టు 20 22 టు 29 32 33 35 టు 37 39 41 టు 45 47 48 51 టు 58 60 62 టు 66 69 టు 71 74 77 టు 79 81 83 87 టు 95 97 టు 99.

4701 టు 06 11 టు 13 15 టు 19 21 23 24 26 టు 30 33 టు 38 40 43 టు 47 49 54 56 58 60 64 67 టు 69 72 73 75 టు 84 89 టు 92 95 *97 *4814

1, 2, 3 పార్టుల (థియరీ)లో ఉత్తీర్ణులైనవారు :—4310 27 97 4480 31 89 95 4501 28 31 36 64 75 82 98 4621 31 40 80 4748 58 65.

1, 3, 4 పార్టులలో ఉత్తీర్ణులు —4282 84 4817 4407 13 4697 4659 4708.

2, 3, 4 పార్టులలో ఉత్తీర్ణులు —4462 4577 4720 *4804

1, 2 పార్టులలో ఉత్తీర్ణులు —*4801 *4816.

1, 3 పార్టులలో ఉత్తీర్ణులు —4802 *18 *19

1, 4 పార్టులలో ఉత్తీర్ణులు .—4276 86 4301 29 64 84 4419 4512 26 4732 52 74

2, 4 పార్టులలో ఉత్తీర్ణులు .—*4820 *21 *24 *26 *27 *29 *30 *33 *35 *36 *40 *41

2, 4 పార్టులలో ఉత్తీర్ణులు :—4803 43.

3, 4 పార్టులలో ఉత్తీర్ణులు :—4278 4816 30 42 49 60 70 91 93 95 4406 4502 08 17 37 4650 61 67 72 73 82 84 96 4709 14 35 88

1 పార్టులో ఉత్తీర్ణులు —4811 81 4755 *99

2 పార్టులో ఉత్తీర్ణులు —*4817 *33 *25 *40 *43 *45 *46 *48 *58 *75 *76.

3 పార్టులో ఉత్తీర్ణులు .—4383 4812 4569 4634 68 *4832 *49 టు *52 *55 *57 *73.

4 పార్టులో ఉత్తీర్ణులు —4287 90 91 4300 04 19 21 టు 23 26 40 41 47 50 54 55 61 62 65 69 74 79 82 89 92 94 96 4412 17 36 75 78 4504 24 91 4646 49 85 86 4700 07 10 22 31 39 41 57 59 62 66 70 71 85 86 93 96 *4858.

శాసనసభల కాంగ్రెస్ పార్టీ సమావేశం

బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చ

మద్రాసు, జులై 6 మద్రాసుముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారి అధ్యక్షతన ఇవాళ రాజాజీ హాలులో 10 గం ల నుంచి మధ్యాహ్నం 1½ వరకు శాసనసభల కాంగ్రెసుపక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వం విధించే కొత్త పన్నుల్ని గూర్చి చర్చ జరిగింది. ఏమీ నిర్ణయం జరిగినట్లు లేదు.

సమావేశానికి కృషికార్ పార్టీ తరఫున త్రిడి మునిరెడ్డి ముస్లింలిగ పక్షాన ఉప్పిసాహెబ్, సీతీసాహెబ్, కున్ని అబ్దుల్ షఫీ, కామన్వీల్ పక్షాన మాణిక్యవేలు నాయకర్ రామస్వామి ప్రభృతులు హాజరయ్యారు.

సమావేశానంతరం రాజాజీ పత్రికా ప్రతినిధులకు ఇల్లా చెప్పారు "బడ్జెటు ప్రతిపాదనలగూర్చి కాంగ్రెసుపార్టీ వారు,వారిని బలపరచినవారు సమగ్రంగా చర్చించారు. అంతే". మునిరెడ్డిగారు ఇల్లా అన్నారు "నేను పార్టీ మాత్రంగా మాపక్షం తెరపునవచ్చాను మా పార్టీవారికి పూర్తిసంగతులు ఎరుక చేస్తాను. మేము ఇచ్చే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు గూర్చి ఇంకా చర్చిస్తున్నాం"

రాజాజీ సభలో మాట్లాడుతూ-కొత్త పన్నులు వేస్తేనే గాని వ్యవహారంనడవదనీ, మద్యనిషేధం రద్దుచెయ్యమని ఎవ్వరన్నా అంటే తాము మలుకు ప్రభుత్వ సార్వభౌమత్వం వహించబోయేది లేదనీ, అంతేవరకు మించి ఏమన్నా పలహాలుతోచినవి సభ్యులు ఇస్తే పరిశీలిస్తామని చెప్పినట్లుల తెలుస్తోంది.

మున్సిలీరు, కామన్వీల్ కాంగ్రెసుపక్షాల ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. బడ్జెటులో వచ్చినవోట్లిలోటు నుభర్తీచెయ్యడానికి పన్నులు విధించడం అనవసరమనీ, కొలిస్తే ఖర్చులు తగ్గించుకొని కొత్తపన్నులు ఉపసంహరించుకోవడం ఉత్తమమనీ కొందరు కాంగ్రెసు సభ్యులే సూచించినటులు తెలుస్తోంది.

హైదరాబాద్‌లో గోధుమ ధరలు

అసెంబ్లీలో మంత్రి చెన్నారెడ్డిగారి వివరణ

హైద్రాబాద్, జులై 5: గోధుమ అమ్మకం ధర నూటికి ఎనిమిది రూపాయలవరకూ తగ్గించబడినట్లు పట్టయి వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ యం చెన్నారెడ్డిగారు నేడు హైద్రాబాదు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు ఆహారధాన్యాల ధరలు హెచ్చించినప్పటికీ మొత్తంగా వాడుకదార్లకు రేషను ప్రమాణం ధాన్యం వెనుకటిధరలలభించేటట్లు చేయడానికి ప్రభుత్వం అవసర చర్యలు తీసుకున్నట్లు కూడా మంత్రిగారు వెల్లడించారు గోధుమ బోకుధరను తగ్గించడం గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తమకు మొట్టమొదట జూన్ 17 వ తేదీన వర్తమానం వచ్చిందని అయితే అప్పటికి హైద్రాబాద్‌కు రావలసిన గోధుమ యావత్తూ వచ్చివేసిందని చెన్నారెడ్డిగారు ప్రకటించారు. ఆపరిస్థితిలో ధర తగ్గింపువల్ల హైద్రాబాద్‌కు రాగల ప్రయోజనం శూన్యమని మంత్రిగారు అన్నారు అంగువల్ల ధరల తగ్గింపు మార్చి 1 నుంచి అమలులో వున్నట్లు పరిగణింపవలసిందని సంస్థాన ప్రభుత్వము కోరిందనీ, కేంద్రప్రభుత్వం ఆకోరికను మన్నించిందని చెన్నారెడ్డిగారు తెలియజేశారు పట్టీల రద్దుకు ముందు గోధుమధర సేరు 1 కి ఎనిమిది అణాలు వుండేదనీ, రద్దు ఆదంతరం పదిఅణాల పదిపైసలువుందనీ, ఇప్పుడు ధర పదిఅణాలు మాత్రమే వుందనీ చెన్నారెడ్డిగారు ప్రకటించారు విధిగా గోధుమ తీసుకోవాలనే నిర్బంధము రద్దుచెయబడినట్లు కూడా మంత్రిగారు చెప్పారు.

వరంగల్‌లో సోషలిస్టు సత్యాగ్రహుల అరెస్టు

కేంద్రప్రభుత్వ ఆహార విధానంపై మహదేవ్‌సింగ్ విమర్శ

వరంగల్, జులై 5 స్థానిక ధాన్యగిడ్డంగులవద్ద సత్యాగ్రహం చేస్తున్న అయిదుగురు సోషలిస్టుల్ని హైదరాబాద్ పోలీసువారు నేడు అరెస్టు చేశారు ఇప్పటి ఈ సత్యాగ్రహ సందర్భంలో ఇక్కడ 25 మంది అరెస్టు చేయబడినారు సోషలిస్టుపార్టీ నాయకుడు మహదేవసింగ్ గారు హనుమకొండధాన్యం గిడ్డంగులవద్ద జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆహార పట్టీలను పునరుద్ధరించాలని వాదించారు. కంట్రోల్సును రద్దు చేయడం గురించి మాట్లాడుతూ సంస్థానంలో తగినంతధాన్యం నిలవవుంటేగాని కంట్రోల్సును రద్దు చేయరాదని సోషలిస్టు నాయకుడు హెచ్చరించారు.

ఆహారశాఖ నూతన కార్యదర్శి

మద్రాసు, జులై 8: మద్రాసు ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖ డిప్యూటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న శ్రీ ఎన్. మురుగేశముదలి గారు జూన్ 30 వ తేదిని ఆశాఖ కార్యదర్శిపదవిలో ప్రవేశించారు.

ప్రభుత్వాధీన పరిశ్రమలు

కేంద్రమంత్రి కే. సి. రెడ్డి గారి ఉద్బోధ

న్యూఢిల్లీ జులై 5. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా వున్న పరిశ్రమలలో ఉత్పత్తిని తీవ్రతరం చేయవలసి గాక, చేతులమీదవున్న కొత్త పారిశ్రామిక పథకాలను గూడా నిర్వహించాలని భారత ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నట్లు ఉత్పత్తి శాఖ అన్న ఒక శాఖను విడుగా నేల కల్పడం వల్ల వ్యక్తం అవుతున్నదని భారత ఉత్పత్తి శాఖా మంత్రి కే సి రెడ్డి "ప్రభుత్వ పరంగా వున్న పరిశ్రమలు" అన్న విషయాన్ని గూర్చి అఖిల భారత రక్షణ సలహా మండలి సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నారు

ఈ సందర్భంలో ఆయన ప్రభుత్వ పరంగా వున్న పరిశ్రమలు అనేకం వున్నాయనీ, ఉప్పు దగ్గర నుంచి బొగ్గుదాకా ఖనిజ పరిశ్రమలు, యంత్ర నిర్మాణ కర్మాగారాలు, ఎరువు ఉత్పత్తి ఫ్యాక్టరీలు, పెన్సిలిన్ వంటి ఔషధ విషయ పరిశ్రమలు. నూనె గుడ్డి కార్మాగారాలు మొదలైనవి ఎన్నో ప్రభుత్వ పరంగా వున్నాయనీ ఆయన చెప్పారు, వీటిని నిర్వహించడంలో ప్రభుత్వం లోపాలు చేయదన్న భావం దగదని బాధిస్తూ, ఎన్ని లోపాలు చేసినా, ఈ పరిశ్రమలు జయప్రదంగా పనిచేసి వర్ధనవస్థితికి వచ్చేటట్లు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని, ఈ ప్రయత్నంలో ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని ఎదుర్కొని, గట్టెక్కగలనన్న విశ్వాసంతో వున్నదని రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాక దేశం సత్వరం పారిశ్రామికం కావాలంటే కొన్ని పరిశ్రమల్లో ప్రభుత్వం ప్రమేయంలేక జరగదని ఉత్పత్తి శాఖా మంత్రి విశదం చేసారు.

ప్రస్తుతం ప్రభుత్వం నడిపిస్తున్న సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ, కలకత్తా కెమికల్ ఇన్‌స్ట్రుమెంట్సు కర్మాగారం, విశాఖపట్టంలో నౌకా నిర్మాణ కేంద్రం వీటిల్లో జరుగుతున్న పనిని, జరుగనున్న పనిని కేంద్ర మంత్రి వివరించారు ఈ సందర్భంగా తంసంచి సింద్రీ ఫ్యాక్టరీలో రోజుకు 1,000 టన్నుల చొప్పున ఎరువులను తయారు చేస్తుంది. 1952 జూన్ నాటికి 64829 టన్నుల ఎరువు తయారవుతుంది. ఈ ఫ్యాక్టరీ మూలంగా ఎరువుల విషయంలో ఇండియా స్వయం సమృద్ధంగా అవడమేగాక, పాలుకు 10 కోట్లదాకా అయ్యే విదేశీ మారకం ఖర్చు కలిపి వస్తున్నది. కలకత్తా కెమికల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఫ్యాక్టరీలో శాస్త్రీయ పరికరాలు ఎన్నో తయారవుతున్నాయి టెలిస్కోపులు, థర్మామీటర్లు, మెట్రోపోల్సు ఇట్టివి ఎన్నో తయారవుతున్నాయి దీన్ని 10 లక్షల రూపాయల ఖర్చుపెట్టి పెంపొందించాలని ప్రభుత్వం ఆశిస్తున్నది విశాఖపట్టం నౌకా కేంద్రం ప్రస్తుతం ప్రస్తుతం రెండు నౌకలు నిర్మింపబడుతున్నాయి. వచ్చే 5 సంవత్సరాల్లోను ఇరవైకి పైగా నౌకలను ఇక్కడ నిర్మించాలని ఆ

కాంగ్రెసును బలపర్చడానికి భారతసేవ సమాజాన్ని ఉపయోగించుకుంటజరగదు

పార్లమెంటులో నెహ్రూ హామీ

స్థాయిసంఘాల రద్దుపై విమర్శలకు జవాబు

న్యూఢిల్లీ, జులై 4, పార్లమెంటు ప్రజాసభ నేడు రైల్వేశాఖ తాలూకు అప్రాప్రియేషన్ బిల్లులను ఆమోదించింది. ఈ శాఖ ఖర్చుల నిమిత్తం 3606037000 రూపాయలను భారత సమాహారనిధి నుంచి ప్రజాసభ మంజూరు చేసింది.

ఈ బిల్లును ప్రతిపాదించినప్పుడు స్పీకరు చర్చ నేమీ జరగనీయ్యలేదు అందుమీదట శ్రీ మోరే కామన్సు సభ కార్యకలాపానికి సంబంధించిన ఒక పుస్తకం నుంచి, ఇట్లా చేయడం సభ్యుల హక్కులకు భంగం కల్గించడమే నంటూ, కొన్ని వాక్యాలని చదివి వినిపించారు. దానికి సమాధానం ఇస్తూ తిలకు గ్రంథాలతోను, కుక్క ప్రవచనాలతోను సంబంధం లేదని, కామన్సు సభ మాదిరిగా అనుసరించే, ఆచారం ఏమిటో దాన్ని మాత్రమే తాను అనుసరిస్తున్నానని స్పష్టం చేసారు. అయితే, ఈ సందర్భంలో ప్రతిపక్షాలవారు లేవదీసిన కొన్ని కొత్త అంశాల విషయంలో మాత్రం చర్చకు తానుమతించడానికి సిద్ధంగా వున్నానని చెప్పారు. అంటూ, ఆ అంశాలు ఏవో గూడా స్పీకరు వ్యక్తం చేసారు. అవి (1) ప్రభుత్వాన్ని కాంగ్రెస్‌తో ముడిపెట్టడం; ఇందుకు ఉదాహరణం భారతి సేవక సమాజం (2) ప్రభుత్వ స్థాయిని పంఘాలను రద్దు చేయడం.

ప్రొ॥ ముఖర్జీ: అయ్యా! ఆర్థిక మంత్రిగారూ నిన్న తమ ఉపన్యాసంలో విదేశీ సహాయాన్ని గూర్చి కొన్ని మాటలు చెప్పారు అవి మాటలను మేము ఖండించేందుకు హక్కుకాశం ఇవ్వండి.

స్పీకరు: ఇప్పుడు చర్చకు ఇస్తున్న అంశాలన్నీ, ఎవరో యితరసభ్యులు చెప్పిన అంశాలకు ప్రత్యుత్తరం ఇవ్వడానికి వినియోగించుకోవేందుకు వీలు లేదు.

అట్లాగే శ్రీ సురుపాదస్వామిచర్చకు పెట్టదలచుకొన్న మరికొన్ని చిల్లర అంశాలను గూడా స్పీకరు త్రోసివేసి తాను కోర్కొనిన విషయాలను గూర్చి చర్చ రెండుగంటల వ్యవధిలో ముగిసి పోవాలని, ఇందులో సగం ప్రభుత్వం పక్షము ప్రతిపక్షాలు వినియోగించుకోవాలని సూచించారు. పండిత నెహ్రూ తమకు 10, 15 నిమిషాలు కావాలన్నారు.

ఈ చర్చసందర్భంలో ప్రతిపక్షాలవారు కాంగ్రెసుమీదా, ప్రభుత్వం మీదా గూడా అనేక ఆరోపణలు చేశారు. భారతి సేవాసమాజాన్ని కాంగ్రెస్‌ను పునరుద్ధరించడం కోసం ఉపయోగించాలని ప్రభుత్వం ఉద్దేశం అయినట్లుగా కన్పిస్తున్నదని కొన్ని విసురులుగూడా విసిరారు. స్టాండింగు కమిటీలను రద్దుచేయడం నియంత్రత్వమే అవుతుందని ఈ ప్రతిపక్షులు అన్నారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వ సంబంధ రహస్యాలు తెలియకుండా చేయడానికి ఎత్తిన ఎత్తులో ఇదొక ఎత్తుఅని ఆరోపణలు చేసారు. ప్రధాన మంత్రి నెహ్రూ తన ప్రత్యుత్తరంలో ఈఆరోపణలను ఈవిమర్శనలను అన్నింటిని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ పర్వ విషయాలను ఆశ్రయించు చేసుకోడానికి, అన్ని విషయాలను గూర్చి ఫలహా సంప్రదింపులను గ్రహించడానికి ఏర్పాటు చేసుకొన్న కొన్ని ఏర్పాట్లను ఈ విధంగా మర్శించడం తనకు ఆశ్చర్యం పేస్తున్నదని, ఒక పార్టీ పట్టి నినాదాలతో కాలాన్ని వెళ్ళబుచ్చడం ఇష్టంలేక, కార్యవాదిత్వంతో వ్యవహరించ చూస్తుంటే, ఇట్లా ఇతరులు ఆక్షేపపడటం తనకు అర్థం కావడంలేదని అన్నారు. ఇతర పార్టీలుగూడా ఇట్టి ఏర్పాట్లు చేసుకోవడం మంచిదని, తన పక్షాన కావాలనుకుని వారు భావించే పక్షంలో తానుగూడావచ్చి అట్టి చర్చల్లో పాల్గొనవ నెహ్రూ ఈ ప్రతిపక్షులకు చెప్పారు. ప్రభుత్వ వ్యవహారాలలో కాంగ్రెస్ వారు జోక్యం చేసుకుంటారన్న విమర్శకు సమాధానం ఇస్తూ, ప్రభుత్వం అట్టి జోక్యాన్ని ఎంతమాత్రం సహించదని నెప్పారు. అట్లా అని సభ్యులసహకారాన్ని తిరస్కరిస్తుందని అర్థం కాదని, సభ్యులు తమతమ నియోజక వర్గాలలోని కష్టనష్టాలను స్థానిక అధికారులకు విన్నవించుకొని, వాటిని దగ్గుబాటు చేయడంలో తోడు పడవచ్చునని, అట్లాతోడు పడడటం జోక్యం పెట్టుకోవడం కాదని స్పష్టం చేశారు. అయితే ఈ తోడ్పాటు జోక్యంగా మారడం ఎంత మాత్రం సహించదగిన విషయం కాదని ఆయన విశదీకరించారు. భారత సేవా సమాజం పార్టీవ్యవహారం క్రింద తీసుకరపుతున్నదన్న వాదాన్ని గూడా ఆయన ఖండించారు అంగులో ఎవరు పడితేవారు చేరవచ్చు పని చేయవచ్చునని ఆయన చెప్పారు.

స్టాండింగు కమిటీల రద్దును గూర్చి మాట్లాడుతూ, అట్టి కమిటీలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలు జరుగుతున్న ఏదేశంలోనూలేవని నెహ్రూ ఉన్నాపించారు. దేశంలో ప్రభుత్వం పార్టీ ప్రభుత్వంలాగా వ్యవహరిస్తున్నదని కొందరువిమర్శించగా, కాంగ్రెస్ దేశంలో ప్రభుత్వాన్ని నెలకొల్పి నప్పుడు అది పార్టీగా గవర్నమెంటుగా వ్యవహరించక ఎట్లా వ్యవహరిస్తుందని నెహ్రూ ఎదురు ప్రశ్న వేశారు ప్రపంచంలో ప్రతి ప్రజాస్వామ్యంలోను ప్రభుత్వ వ్యవహారం అట్లాగే సాగుతుందని సభ్యులకు తెలియకపోవటంపట్ల ఆశ్చర్యాన్ని గూడా నెహ్రూ వెల్లడించారు.

పార్లమెంటులో ఈ బిల్లుల మీద చర్చ జరుగుతూవున్న సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ తాలూకు ప్రొఫెసర్ ముఖర్జీ అమెరికన్ పరస్పర సహాయ కార్యక్రమం తాలూకు పత్రం ఒకటి పుచ్చుకొని దాని భూమికను చదివి సభవారికి వివరించారు. ఈసహాయాన్ని పొందుతున్న ప్రభుత్వము అమెరికా ప్రభుత్వము కలిసి ప్రపంచ శాంతిని సంరక్షించడాన్ని గూర్చి చేసుకున్న ఏర్పాట్లను పాలిస్తే గాని ఇట్టి సహాయము లభించదు అందులోవున్న విషయాలను వివరించి, ఇట్టి సహాయం వెనకాతల ఎన్నికట్లాలు ఉన్నాయో ఇందువల్ల వ్యక్తం అవుతుందన్నారు. నెహ్రూ గూడా ఇండియా అమెరికా సహాయ సమాధాన ధూమికను చదివి వివరించి. ఇండియాకు సంబంధించినంత వరకు ఎట్టి కట్టుబాట్లు ఏ విధంగా లేవో వివరించారు. ప్రొఫెసర్ ముఖర్జీ భారతి సేవా సమాజాన్ని గూర్చి గూడా కొంత విమర్శ చేశారు. ఈ వ్యవస్థకు ప్రభుత్వం సహాయం చేసేట్లు కన్పిస్తున్నదని, ఇందులో ఇంకో కాంగ్రెస్ కంపు గూడా కొడుతున్నదని ఈయన అన్నారు. అంటేగాక ఖద్రాలాల్ యువజన శిక్షణానికి 50 వేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చినట్లు గూడా ఈ ప్రొఫెసర్ ముఖర్జీ ఒక ఆరోపణ చేశారు. ఈ ఆరోపణను నెహ్రూ ఖండించారు. ఖాద్రలాల్ యువజన కేంద్రం కాంగ్రెస్ కేంద్రమే అయితే దానికి ప్రభుత్వం డబ్బిచ్చిదన్న ఆరోపణ తప్పు అబద్ధం అని నెహ్రూ స్పష్టం చేశారు.

హిందూ మహాసభ డా॥ ఖరే భారత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీతో ఐక్యమై పోయి పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. ఎన్నికలకు ముందు కాలూ టాండెక్ త్రోసివేసి, నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు కావడం మొదలైన విషయ ప్రసక్తి తెచ్చి, డా॥ ఖరే ఏమిటో, చెప్పకుపాతుపుంటే పరికి కాంగ్రెస్ సంస్థ ఆంతరంగిక వ్యవహారాల విషయం ఈ సభ్యుడికి ఎందుకో తనకు అర్థం కావడం లేదని స్పీకరు ఆయన్ను మందలించారు ప్రొఫెసర్ ముఖర్జీకి వరె వే డా॥ ఖరే గూడా భారతి సేవాసమాజం కాంగ్రెస్ వారి కోసం ఏర్పడ్డ సంస్థగా కన్పిస్తున్నదని అన్నారు. స్టాండింగు కమిటీలను రద్దుచేయడం ప్రతిపక్షం వారమైన తమకెవ్వరికీ అంగీకారయోగ్యంగా కన్పించడంలేదని పశ్చిమ బెంగాలు కమ్యూనిస్టు హీరెన్ ముఖర్జీ అన్నారు. వీటిని రద్దుచేసి, ప్రభుత్వ కార్యకలాపాలు ప్రతిపక్షాలకు తెలియకుండా చేస్తే, అమెరికానుంచి సహాయాన్ని పొందవచ్చునన్న ఆశ ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు వున్నట్లు ఈయన ఒక ఆరోపణ చేశారు. డా॥ లంక సుందరంగూడా ఈ స్టాండింగు కమిటీల రద్దును విమర్శించారు డా॥ మేఘనాథసాహా ఈ కమిటీల పద్ధతిని రద్దు చేయడాన్ని గూర్చి మాట్లాడుతూ, అది కారణంలోవున్న మెజారిటీ పక్షం ఫాసిస్టు పద్ధతులు అవలంబిస్తున్నట్లు వ్యక్తం అవుతున్నదన్నారు. ఈ డా॥ సాహా వాదాన్ని ఖండిస్తూ, ఫాసిజం అనేమాటకు అర్థం తెలిసే మాట్లాడుతున్నారా అని అడిగారు. డా॥ సాహావంటి శాస్త్రవేత్త శాస్త్రీయమైన శబ్దాలను అశాస్త్రీయంగా వాడి చూపటం శాస్త్రవిజ్ఞానానికే కళంకం తెలుపుతున్నదనిగూడా ప్రధాన మంత్రి నెహ్రూ అన్నారు. డా॥ సాహా, అమెరికా రాజ్యాంగం, అది పనిచేసేపద్ధతి, వీటి ప్రసక్తి తెచ్చి, వాటిని మెచ్చుకుంటూ, అచ్చట కమిటీలు పనిచేసేపద్ధతి, ఆ కమిటీలలో ప్రతిపక్షులకు వుండే విసులుబాట్లు అవన్నీ చాలా బాగుంటాయని చెప్పడం ప్రారంభించారు. ఇట్టి విమర్శకు సమాధానం ఇస్తూ నెహ్రూ, ఇండియా రాజ్యాంగం, అమెరికా రాజ్యాంగం ఒక విధమైనవిగాని, ఇండియా రాజ్యాంగంయొక్క తత్వం అర్థంకాక పక్షాలవారు ప్రవర్తించడం అంటే బాగుండదని అన్నారు. ఇండియా రాజ్యాంగం బ్రిటన్ రాజ్యాంగ ప్లానింగ్ కమిషన్ ఒక పద్ధతుల్లో రచింపబడిందని, ఆ అనుసరించడంలో గూడా పూర్తిగా గాక, మన దేశ పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే అనుసరించబడిందని ఆయన చెప్పారు. అమెరికా రాజ్యాంగం పాతదైపోయింది. అందువల్ల దాన్ని అనుసరించాలని గాని, దాన్ని సమూలంగా పెట్టుకోవాలని గానిఅభిప్రాయ వాకు ఎంతమాత్రంలేదు అట్లా గమనం పెట్టుకోలేదు పోతే,మనం అనుసరించే సంప్రదాయాలు, పద్ధతులు బ్రిటిషు పార్లమెంటరీ పద్ధతులు అని గూడా ఆయన విశదం చేసారు

ఆంగ్లో-ఇండియన్ వాయకుడు ఫ్రాంక్ ఆంథోనీ గూడా ఈ కమిటీల యీ పద్ధతిని రద్దుచేయడం తగదని మాట్లాడారు వీటిని రద్దు చేయడం అంటే ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన అంగాన్ని తొలగించడమేనని, ఇదంతా చూస్తే నియంత్రత్వంకోసం చేస్తున్న ప్రయత్నంలాగా కన్పిస్తున్నదని, అట్లా అని నెప్పచేస్తే సంతోషించే వాళ్ళలో తాను ప్రముఖుణ్ణని, ఇండియాకు దేశరక్షా పరతంత్రమైన నియంత్రత్వం అవసరమని ఆయన అన్నాడు డా॥ ఖరే అన్నట్లే, ఈయనకుగూడా కాంగ్రెసు, ప్రభుత్వము ఒకటి ప్రవర్తిస్తున్న చాయలు దేశంలో కన్పించాయి. ఫ్రాంక్ ఆంథోనీ అనంతరం శ్రీ భగ్వానదత్తు, శ్రీ వి. ఆ దేశిపాండేలు మాట్లాడారు. శ్రీ దేశిపాండే తమ పార్టీకి అంటే హిందూ మహాసభకు మతి రాజకీయాల్లో నమ్మకంలేనట్లే, కమ్యూనిస్టు పార్టీకి హింసలో నమ్మకం లేదన్నారు అందువల్ల యీ రెండు పార్టీలవారిని, భారత సేవా సమాజంలో చేర్చుకుంటారో చేర్చుకోరో, చూడవలసి వుందని తాను హిందూమహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, రామరాజ్య పరిషత్తు, కమ్యూనిస్టు పార్టీ, ఇంకా ఇతర పార్టీలను కలిపి ఒక జాబితా తయారుచేసి, ఈ పార్టీల సభ్యులు ఈ సమాజంలో చేరవచ్చో, చేరరాదో, చెప్పవలసిందిగా ప్లానింగు కమిషనుకు వ్రాశానని, ఇంతవరకు వారి వద్ద నుంచి సమాధానం రాలేదని శ్రీ దేశ్ పాండే వెల్లడి చేశారు.

ప్రధాన మంత్రి ఈ సందర్భంలో చర్చలో కల్పించుకొని, ప్రతి పక్షాల వారు మాటలన్నీ కాకమ్మ కథల్లాగానూ, మతివిరుపు ఆలోచనల్లాగానూ వున్నాయని, వీరి మాటలను వింటూ వున్న కొద్ది వీరంతా గుండెచెదిరి, హేతువాదాన్ని, తర్క పద్ధతిని విస్మరించి, కాంగ్రెస్‌ను, ప్రభుత్వాన్ని తిట్టడం వాటి మీద నున్న కోపాన్ని, ఆగ్రహాన్ని వెళ్ళగక్కడం పనిగా పెట్టుకున్నట్లు కన్పిస్తున్నదని అన్నారు. ఈ రకం ఉపన్యాసకులలో అందరికన్నా ముందు మాట్లాడిన సభ్యుడు (హీరెన్ ముఖర్జీ) తన సమాజ "వీరోచిత పంథాలో మాట్లాడి, విశ్రాంతి తీసుకోడానికి బయటకు వెళ్లిపోయారు. ఈ సభవారు ఆయన మాటలను నేను పట్టించుకోవాలని అనుకుంటున్నట్లు నే నభావించడం లేదు అని నెహ్రూ ఈ సందర్భంలో అన్నారు.

ప్రతిపక్షాల సభ్యులవి మర్శలకు సమాధానం ఇస్తూ, నెహ్రూ ఫ్రెంచి రచయిత అన్న మాటలను ఉటంకించారు. "మెజారిటీ పార్టీవుండే అది ఒక పశువులాంటిది క్రూరమైంది ఎందుకంటేనంటే, మనం దాని మీద దాడిచేస్తే, అది తన్ను సమర్థించుకోడానికి (ప్రయత్నం చేస్తుంది" అని ఆయన రచయిత వ్రాశారు. ఇప్పుడు పార్లమెంటులో ప్రతిపక్షం వారి మాటలు వింటున్న కొద్దీ తనకు ఈ రచయిత వ్రాసినమాటలు జ్ఞాపకం వస్తున్నాయని నెహ్రూ అన్నారు ప్రతిపక్షులవారిలో కొంతమంది సభ్యులు వున్నవీ, లేనివీ, కల్పించి, అబద్ధాలు నిజాలు కలగలిపి, తమకంటే ఎక్కువ మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పక్షాన్ని, దేశంలో ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పక్షాన్ని, ఆ పార్టీ తాలూకువారు గౌరవించడం గూడా ఈ ప్రతిపక్షులకు గిట్టకుండావుందంటే ఏమనాలో తనకు తెలియడం లేదని నెహ్రూ అన్నారు

స్టాండింగు కమిటీల సమావేశాలకు ప్రభుత్వోద్యోగులు హాజరౌతున్నట్లు ఈ ప్రతిపక్షులు చేస్తున్న విమర్శలో నిజం ఏమీ లేదని గూడా నెహ్రూ నొప్పారు. స్టాండింగు కమిషన్ వారు కాంగ్రెసు కార్యవర్గాన్ని కలుసుకొన్నమాట నిజమే అయితే ఇది, ఇప్పటి సంగతికాదు ఒక సంవత్సరం, సంవత్సరంవర క్రిందటి సంగతి అయితే స్టాండింగు కమిషన్ వారు ఒక్క కాంగ్రెసువారినే కలుసుకోలేదు. సోషలిస్టులను కలుసుకున్నారు ప్రజాపార్టీవారిని కలుసుకున్నారు ప్రతిపక్షాల తాలూకు ఏ వర్గమైనా వారిని కలుసుకోవచ్చు, మాట్లాడవచ్చు. దేశం సమస్యలను గూర్చి, వాటిని పరిష్కరించే మార్గాలను గూర్చి ప్లానింగు కమిషన్ వారు ఎవ్వరితోనైనా సరే కలుసుకుంటారు. దేశ సమస్యలను సంబంధించిన ఎట్టిచర్చల్లో నైనా వారు పాల్గొంటారు. విషయాలు తెలుసుకోవలసినవి ఏమన్నావుంటే, ఇది అమెరికా, ఇది రష్యా అన్నవిభేదాలు వారికేమీ లేవు. అయితే ఇతర దేశాలనుంచి విషయాలను తెలుసుకునే కంటే, దేశప్రజలవల్లనే అనేక విషయాలను తెలుసుకోవాలని వారు అభిలషిస్తున్నారు.

ఈ ప్రభుత్వం పార్టీయంత్రాంగం లాగా వున్నదని కొందరు విమర్శిస్తున్నారు. ఇదిచూస్తే ప్రభుత్వం, ప్రభుత్వం నిర్వాహకం ఇట్టి విషయములను గూర్చి సభ్యులకు సరిగ్గా తెలియదని అనుకోవలసివస్తున్నది. ఈ ప్రభుత్వం పార్టీ ప్రభుత్వం ఇది నానాపార్టీ ప్రభుత్వం కాదు. ఈ పార్టీకి నేను నాయకుణ్ణి అందువల్లనే ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసాను. ప్రతిపక్ష సభ్యుల వాలకం చూస్తే అవ్వా కావాలి బువ్వా కావాలి, అన్న ధోరణిలో వున్నట్లు కన్పిస్తున్నది. ప్రభుత్వాన్ని తగబడి విమర్శించే అధికారమూ వుండాలి. మళ్ళీ ఆ ప్రభుత్వంలో వాటా కావాలి—ఇది పరిధోరణిగా కన్పిస్తున్నది. ఈరెంటికి ఎట్లాపొంతన కుదురుతుందో, నాకు అర్థం కావడం లేదు అవ్వా, బువ్వా రెండూ కమ్మంటే రాదు

ఇది పార్టీ ప్రభుత్వం. ఇది కాంగ్రెసు ప్రభుత్వం ఈ మాటలు చెప్పడంలో నా కెట్టి భేదజ్ఞానం లేదు. పైగా అట్లా చెప్పుకోవడం మర్యాద అనిగూడా భావిస్తున్నాను. నేను కాంగ్రెసువాడిని. ఒక్కరోజునుంచి, రెండురోజులనుంచి కాదు, 40 ఏండ్ల నుంచి కాంగ్రెసువాడిని. కాంగ్రెసు ద్వారాపనిచేసే భాగ్యం, అవకాశం లభించడం గూడా నాభాగ్యమే అనుకుంటున్నాను. అట్లాగ ఈ దేశం కోట్ల కొలదిజనం ఇందులో తాము పని చేయుగల్గడం తమ పుణ్యమే అనుకుంటున్నారు. ప్రతి పక్షాల్లో వున్న వారిలో కొంతమంది ఇంగులో పనిచేసే, తనుకున్న ప్రతిపత్తి ఏమిటో దాన్ని సంపాయించుకున్నారు. ఇంతకీ ఇదిపార్టీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాల్లో పార్టీ ప్రభుత్వాలు ఎట్లా ఏర్పడతవో అట్లాగ ఇదీ ఏర్పడింది. అయితే అట్లా ఏర్పడింది కదా అని అది ఒక్క పార్టీ కోసమే పనిచేయదు. మంత్రులంతా పార్టీ మనుష్యులుకాదు. వికారాలు మనుష్యులాగా వ్యవహరించాలి, ప్రభుత్వంలో తమకు వున్న హోదాలను పార్టీకోసం వినియోగించుకో గూడదు. అయితే, తాము మంత్రులం అయినామా గదా అని, పార్టీ మనుష్యులం కాకుండా పోతామని, ప్రతిపక్షీయులు భావిస్తే అది వారి పొరపాటే గాని, మా పొరపాటేమీ లేదు.

భారత సేవా సమాజానికి ప్రభుత్వం సహాయం ఇస్తుందన్న విమర్శనంగూడా నెహ్రూ ఈ సమాధానంలో ఖండించారు. ఈ సమాజానికి, కాంగ్రెసుకు రాజకీయాలకు ఏమీ సంబంధం లేదు ఈ సమాజ స్వరూపం అట్లాగే వూహించబడింది. గ్రామాల్లో స్వచ్ఛందంగా పని చేసేందుకు ఎక్కువమంది జనాన్ని సమకూర్చడం కోసమే ఈ సమాజం ఏర్పాటు చేయబడుతున్నది కాంగ్రెసుతో దీన్ని ముడిపెట్టాలన్న భావం మా కెవ్వరికీ లేదు. ఈ సమాజంలో చేరి పనిచేయ తలచుకున్న వాళ్ళంతా ఇందులో చేరి పనిచేయవచ్చు అయితే, దార్శన్య పద్ధతులు అవలంభించే వారికి, మతిపిచ్చి గల మనుష్యులకు ఇందులో అంత ప్రోత్సాహం లభించదు. అట్టివారికి ఇందులో స్థానం దొరికితే, పని జరగడానికి బదులు పోట్లాటలు జరగడం ఎక్కువైపోతుంది. ఒకరితో ఒకరు సహకరించుకోడానికి బదులు, ఇతర ప్రయోజనంకోసం ఈ రకం మనుష్యులు దీన్ని వినియోగించుకో చూస్తారు గత పార్లమెంటు మతపక్షాలతో ప్రభుత్వం ఎట్టి సంబంధాలు పెట్టుకునేందుకు వీలులేదని తీర్మానం చేసివుంది. అని హిందూమతసంఘాలు కావచ్చు; ముస్లిం మత సంఘాలు కావచ్చు, సిక్కు మత సంఘాలు కావచ్చు. అట్టివాటితో సంబంధం లేకుండా వ్యవహారాన్ని నడుపుకుపోవడమే మా కర్తవ్యం.

ఈ దేశంలో ప్రతిపక్షాల సంగతిని గూర్చి కొందరు సభ్యులు ఏమేమో మాట్లాడారు. నేను గూడా కొంచెం చెప్పదలచుకున్నాను ఈ దేశంలో ప్రతిపక్షాలు నిచ్చిన కార్యాలయాలకు దిగివున్నాయి. అయినా వాటికి ప్యాతంత్ర్యం ఇవ్వబడివుంది. అని యాలోగాని, అఫ్రికాలోగాని ఏరోపాలోగాని, అమెరికాలోగాని ఏదేశంలో ఈ రకమైన ప్రతిపక్షాలు ఇంతి మర్యాదగా మాడబడుతున్నవో చెప్పవలసిందని నెహ్రూకోరారు ఇంతిలో డా॥ మేఘనాథసాహా లేచి ఏమిటో చెప్పదలచుకొని, ఇటలీలో ఫాసిస్టులు అంటూ ప్రసంగం ప్రారంభించారు. ప్రభుత్వానైపునుంచి సభ్యులు కూర్చోండి అని కేకలు వేశారు. నెహ్రూ తన పక్షం సభ్యులను వారించి, ఎదిరి పక్షం వారిని, తెలివితేటకాకపోయినా, కొంత మర్యాదన్నా చూపవలసిందని కోరారు.

శ్రీ మోరే: తెలివితేటలన్నీ కాంగ్రెసు సొమ్ము అయినట్లు మాట్లాడుతున్నారే?

నెహ్రూ: డా॥ సాహా ఇటలీలో తన అనుభవాలు ఏమిటో చెబితే బాగుండదు కాని, మనం ఈరోజు సంగతులనుగురించి మాట్లాడుకుందాం.

అందుమీదట కమ్యూనిస్టు సభ్యులు నెహ్రూను స్వంతకొప్పుకోసం తింటాలుపడేవాడినని ఆపడం ప్రారంభించారు ఆరోపణలుచేసి, వాటికి ప్రత్యుత్తరం ఇచ్చే అవకాశంలేకుండా చేయడం యోగ్యమా? అని హిందూమహాసభ తాలూకు ఎన్. సి. ఛటర్జీ అడిగారు. ఇంతలో స్పీకరు తన స్థానంలోకి వచ్చి, సభకు మర్యాదకు తగినట్లు ప్రవర్తించపోతే, గట్టి చర్య తీసుకోవలసిందని, అప్పుడు బాగా గల్లంతు చేస్తున్న ఒక కమ్యూనిస్టు సభ్యుణ్ణి మందలించారు. శ్రీ పంచిగూరు, ఇటువంటి చెదిరింపులకు తాము భయపడమని, తమకుగూడా కొన్ని పనులు చేయడం చేతవునని అన్నారు అంటే స్పీకరువినగూడా మీరు చేస్తారా అని స్పీకరు ప్రశ్నించారు. సభ్యులు కాదు, కాదు అని సమాధానం ఇచ్చారు. అయితే నేను చెప్పింది వినండి అని ఆయన అన్నారు.

ఎన్. సి. ఛటర్జీ:- డా॥ సాహా మాట్లాడ్డానికి అవకాశం కావాలంటున్నారు. అందుకుమీరుఅంగీకరిస్తారా?

ఎ. కె. గోపాలన్: ప్రధానమంత్రి ప్రతిపక్షాలనుగూర్చి అవాకులు, చవాకులు చాలా మాట్లాడారు. వీటిని గూర్చి ఇక్కడగాని బయటగాని, తమతో మాట్లాడ్డానికి ఆయన సిద్ధంగా వున్నారా?

ఆ మీదట స్పీకరు అందుకొని, అట్లాంటి అవకాశం కల్పించడానికి ప్రధాని ఎప్పుడూ సిద్ధమేనని, అప్పుడు ఆయన చెప్పిన మాటల్లో తప్పు వుందని మీరు ఋజువు చేస్తే, వాటిని ఆయన ఉపసంహరించు కోగలవని. అందువల్ల సభలో ఇట్లా గల్లంతు చేయడం కన్నా, ఆయన చెప్పేది ఏమిటో విన దంతేనువని సూచించారు. ప్రధాన మంత్రి నెహ్రూ తాను స్పీకరు మాటలలో ఏకీభవిస్తున్నానన్నారు.

తిరిగి తన ప్రసంగాన్ని అందుకొని నెహ్రూ, ప్రతి పక్షాల సభ్యులు వున్నవీ లేనివీ కల్పించి ఆరోపణలు మీద ఆరోపణలు విసురుతూ వుంటే, తానుగాని, తనపక్షంగాని, వింటూ వూరుకున్నామేగాని, సభలో గల్లంతు ప్రారంభించ లేదని, మేము మాట్లాడుదం మొదలుపెట్టేసరికి, ప్రతిపక్షులు గల్లంతు ప్రారంభిస్తున్నారని అన్నారు. మమ్మల్ని మీరు అమెరికా బంటులం అన్నారు. మేము విదేశాల ప్రభుత్వాలకెప్పుడు చేతల్లో పడుచుకోవేవాళ్లం అన్నారు అప్పుడు నేను మిమ్మల్ని ఒక్కమాటగూడా అనలేదు. ఇప్పుడు నేను మాట్లాడవలసివుండి, మర్యాదగా, ఉచితమైన భాషలో మాట్లాడుతూ వుంటే, ఈ విధంగా గల్లంతు ప్రారంభిస్తున్నారు.

ప్రతిపక్షాలు, ప్రభుత్వమూ ఎట్లా కలిసి పనిచేయవచ్చో చెబుతున్నాను అందుకు కొన్ని పద్ధతులనుగూడా సూచించాను. అవి మీకు నచ్చలేదు స్టాండింగుకమిటీలు అట్టి సహకారానికి మార్గాలని కొంతమంది సభ్యులు భావిస్తున్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థలో పనిచేస్తున్న ఏదేశంలోను ఇట్టి కమిటీలు లేవు. అదీ కాక ఈరకం కమిటీలపద్ధతి పాతపడిపోయింది. వాటివల్ల ఇప్పుడు ప్రయోజనం ఏమీలేదు. పైగా సహకారం అన్నది సహకార భావంతోవస్తే, ఏర్పడుతుంది.

భారతప్రభుత్వం విదేశీప్రభుత్వాల చెప్పచేతిలో వున్నదని ప్రతిపక్షాల వారు కొందరు అంటున్నారు. అటువంటి చిహ్నం భారతప్రభుత్వ వ్యవహారాలలో ఒక్కటైనా చూపవలసిందని నేను ఆశించిందరిని కోరుతున్నాను. పరస్పర భద్రతాచట్టంలో అమెరికా ప్రభుత్వం అభిప్రాయాలు వున్నాయి నిజానికి సహాయంఅన్న దాన్ని మనం ప్రతిఘోటనుంచి, ప్రతి ప్రభుత్వం నుంచి వాంఛిస్తున్నాం. అయితే, ఈ సహాయాన్ని వాంఛించడంలో ఈ అన్నిదేశాలకు ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాను. మీ సహాయం తీసుకుంటున్నాం గదా అని మేము మా దేశీయ విధానాలనుగాని, విదేశాంక విధానాలనుగాని మార్చుకో బోవడం లేదు. అందుకు అంగీకారం పైతే నే సహాయం చేయండి. లేకపోతే లేదు అని చెబుతున్నాం ఈ మరతుకువారు ఆమోదించి సహాయం చేస్తున్నారు ఏ తుణంలోనూ ఈ మరతుకు వారు కాదంటారో, ఆ తుణంలో ఈ సహాయం మనకు వద్దంటాం. అదేశం సహాయం మనకు అక్కరలేదా; ఆదేశంతో ప్రమేయమూ మనకు అక్కరలేదు. ఇప్పుడు ఈ చేసినదానిలో ఏమన్నా తప్పువుంటే, ఆ తప్పువిమిటో పరిశీలించి, దాన్ని పరిష్కరించడం అంటేగాని, ఆ దేశాలు మనల్ని ఏమిటో చేయమంటున్నాయని గొంతుకపెట్టుకు అరిస్తే కల్గేలాభం ఏమీలేదు ఇటువంటి విషయాలను, యదార్థమైన విషయాలను తెలియజెప్ప రాగానే కంగారుపడేరకంకంతో ఇక్కడివుంది, కాని, వారు,మనల్ని ఏమిఅంటున్నది మరిచిపోయి ఇట్లా కంగారు పడుతున్నారు. మీ మీమో, ఇతర దేశాల ప్రభుత్వాలతో రహస్యంగా ఒప్పందాలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు చేసి, అసూయ అబద్ధం అని ఋజువు చేసేసరికి కంగారు పడిపోతున్నారు. ఇతర దేశాలతో రహస్యపు ఒప్పందాలు చేసుకుంటే మేమీ ప్రభుత్వాన్ని నిర్వహించడమే అసాధ్యం అవని గనుక నేను చేస్తే ఈ ప్రభుత్వం కూలిపోతుంది భారత ప్రజల కనుమురగి, పార్లమెంటు కనుమరుగి, అట్టి పిచ్చిపని చేయడం ఎన్నడూ జరగలేదు; జరగదు.

ఇక్కడ తిరిగి కమ్యూనిస్టు ప్రొఫెసర్ ముఖర్జీ కల్పించుకున్నారు. సహాయం పొందడం, మాటవినల్ పోవడం ఎట్లా సాధ్యమౌతుందని ఆయనకు అనుమానం వేసింది. అట్టి అనుమానం అవసరమని, అది మన బలంమీద ఆధారపడి వుంటుందని, ఇట్టి విషయాలలో ఇట్టి బలమే లెక్కలోకి వస్తుందని నెహ్రూ అన్నారు. అయితే అమెరికాతో నేనా ఈ బలప్రదర్శనం అని ప్రొఫెసర్ ముఖర్జీ ప్రశ్నించారు. ఇందులో అమెరికా ఏమి చెబుతుంది అన్నది కాదు విషయం, మనం ఈ సహాయాన్ని ఏ పరతుమీద అంగీకరించాం అన్నది అంటూ నెహ్రూ, ఇండియా సంతకం పెట్టిన సహాయ పథకం ప్రతిలోని దాన్ని చదివి సభ్యులకు చదివి వినిపించారు.

'ఆయువుపట్టు గ్రామాలు: వాటి అభివృద్ధి అవసరం

బడ్జెట్‌పై కౌన్సిల్ చర్చలో మాజీ ముఖ్యమంత్రి రామస్వామి రెడ్డియార్ సలహా

మద్రాస్ జులై 6: డా॥ పి.వి. చెరియన్‌గారి అధ్యక్షతను మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు ఇవాళ సాయంత్రం ప్రశ్నల కాలానంతరం బడ్జెటుపైదర్శకావసాగించినప్పుడు పూర్వ ప్రధానిదిబ్బతిని ఉన్న రైతులపై పన్నుభారాన్ని వెయ్యవలసిన ఉచితమా అని ప్రభుత్వం ఆలోచించవలసివస్తాన్నారు.

పి. ముండూరు రామస్వామిరెడ్డి (కాంగ్రెసు) తమిళంలోమాట్లాడుతూ ఇట్లా అన్నారు:- దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉంటేనేగాని పరిపాలన సాగదు. శాంతిభద్రతలు ఉండవు శాసనసభల్లో చర్చలుమాత్రం ద్వేషమే హెచ్చుకనిపిస్తాంది. రాష్ట్రంలో ఒక పంక తెమ్మంగ,ఆకలి తాండవిస్తున్నాయి. అంతా కలిసి పనిచేస్తే ప్రజాసేవ సాగుతుంది. ఆసేవ సాగినప్పుడే ప్రజల దుఃఖంపోయి సుఖం కలుగుతుంది. ఏదో మాట్లాడడంటే మ

ప్రోగ్రెసివ్‌పార్టీ

చికాగో, జూలై 4. అమెరికాలోని రాజకీయ పక్షాలలోకల్లా చిన్నదైన ప్రోగ్రెసివ్ పార్టీ అమెరికా అధ్యక్ష పదవికి విన్సెంట్ హాలినన్‌ను ఉపాధ్యక్ష పదవికి థార్లోట్ బాస్‌ను నామినేట్ చేసింది.

ఈ పార్టీమహాసభ రేపు జరుగుతుంది.

బాష్ ఒరిజినల్ (జర్మన్)

ఆయిలు పంపులు, ఎలిమెంట్లు, ఆటోమైజర్లు, వాజర్లు.

ప్రతి ఆయిలు యింజనుకు

* ఆయిలు తెక్కువ కాలుటకు
* శేలికగా స్టార్టు అగుటకు
* శేలికగా లోడు లాగుటకు
* చాలా కాలము మన్నుటకు

రెడీగా దొరకును

ఉత్తరవర్తకులకు ఆతరైజ్డ్ డీలర్లు

ఫోనిక్సు సిండికేటు,

కాస్వెంటు వీధి,
విజయవాడ.

ప్రతిపూరియందును స్టాకిస్టుడుకావలెను

గిద్దలూరు పంచాయితీ, (కర్నూలు జిల్లా)

12-7-52వ తేది గిద్దలూరు పంచాయితీలోని యీ క్రింద కనుపరచిన రోడ్డు రిపేరిచేయుటకు సీల్డు టెండర్లు యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొనబడును. వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. ఆంజనేయస్వామి రోడ్డురిపేరి.

యెస్టిమేటు మొత్తము రు. 600/-
ధరావత్తు రు. 30/-

(సం) ఎం. భక్తవత్సలరావు,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గిద్దలూరు, తేది. 2-7-1952

రొమ్ము పడిశము ఎడదగని దగ్గులకు పెప్పు మీకు కావలెను

రుచిగానుండు పెప్పు బిళ్లలు రొమ్ము పడిశము, ఊపిరితిత్తుల జబ్బులను శమన పరచును. పెప్పు తప్పకుండా చదివినప్పుడు, ఔషధ సంబంధమైన విషమవారకమగు ఆవిరి ఊపిరితో గూడి జబ్బుగలచోటికి చొచ్చుకొని పోవును. అవి దగ్గులను పోగొట్టి, గొంతుజబ్బును కురుచ్చును కఫమును ద్రవపరచును. క్రిములను సంహరించును.

PEPS

వివరవివరకైన గొంతు రొమ్ము బిళ్లలు

గొంతు, రొమ్ము, ఊపిరితిత్తుల జబ్బులకు అమోఘమైనచికిత్స

FPY 5

ఏజెంట్లు దాదా అండ్ కో వైయివ్వనాయకిరి మద్రాసు

ఈ సొగసైన "ట్రైన్ సైకిల్"-కు మీ ఆర్డర్లు పంపండి. ఇది ఉత్తమమైనది, కొత్తది. ధరలు రు 25/-ల నుండి రు 15 లకు తగ్గించబడినవి. రైలుఛార్జి మరియు 1/8/- వెంటనేఆర్డరిచ్చి మీ దగ్గరి రైల్వేస్టేషనువ్రాయండి

Jupiter Trading Co.
P. Bag. 16602, Calcutta 4

రాజమండ్రిలో దాసీ బాలికపై పోలీసుల అకృత్యం

బహిరంగసభలో నిశిత విమర్శ

రాజమండ్రి, జూలై 4. ఇక్కడి 2 వ టౌన్ పోలీసుస్టేషనులో ఒక దాసీ పిల్లను దొంగతనము అప్పుకు నేరంగుకు గాను బాధించినవారని తెలిసి, (ఈవిషయము 4-7-52 తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించినదైనది) నిన్న సాయంత్రము 6 గంటలకు శ్రద్ధానందఘాటులో, (1) సిటీ కాంగ్రెసు సంఘము (2) సివిల్ లిబర్టీస్ - యూనియన్ (3) కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ (4) కమ్యూనిస్టుపార్టీ (5) సోషలిస్టుపార్టీ (6) ఫార్వర్డుబ్లాకుపార్టీల యూజమాన్యమున బహిరంగసభ జరుపబడింది. సుమారు 4 వేల మంది ప్రజలు సభకు హాజరైనారు.

శ్రీ ముట్నూరి వెంకటసోమసుందరంగారు అధ్యక్షత వహించారు. "బాధితురాలు చిట్టిబోయిన అప్పాయమ్మకు అరిచేతులమీద దెబ్బలు-కణతిమీద వాతలు వున్నాయనీ, బొడ్డులో లాతీకర్రతో పొడిచారు, తొడలమీద కొట్టారు" అని చెల్లడించారు. మామూలుగా పట్టణములో జరుగుతూవున్న పెద్దబోరీల విషయములో కూసినవిషయములో ఏమాత్రము కూపీ తీయలేని పోలీసు యీబాలిక మీద యిట్టి అత్యాచారము చేయుటమునకు సాహసించుటము చాలా హాస్యాస్పదము, అమానుషము అని విమర్శించారు. 30-6-52 నుంచి 2-7-52 వర్తు తమస్వాధీనములో వుంచుకొనబడిన యీబాలిక ప్రస్తుత పరిస్థితికి సమాధానము చెప్పుకోవలసిన బాధ్యత పోలీసు వారిమీద వున్నదన్నారు. శ్రీ రాయపూడి రామకృష్ణరావు రాజమండ్రి పోలీసువారిలో మానవత్వము లోపించినట్లు కన్పిస్తోందన్నారు. బయ్యా త్యేం, తాడిమళ్ల తాతారావు, జామి సన్యాసిరావు, ఏలూరి సూర్యారావు గార్లు పోలీసువారి అమానుషచర్యను నిశితముగా ఖండించారు. పోలీసువారి అమానుషచర్యను నిరసిస్తూ, బాధితురాలైన బాలికకు ఆమె కుటుంబమునకు సానుభూతి తెల్పుతూ తీర్మానం చేశారు యీ బాధితురాలి తరపున యిప్పుడూ-ఇకముందు జరగబోయే యిట్టి దురన్యాయములను ఎదుర్కొనిపనిచేసేందుకుగాను శ్రీ ముట్నూరి వెంకట సోమసుందరం యం. ఏ. బి, యల్. (కాంగ్రెసు), శ్రీ లంకరాములు (ప్రజాపార్టీ), ఏలూరి సూర్యారావు (కమ్యూనిస్టు), సయ్యద్ లాల్ (సోషలిస్టు), జామి సన్యాసిరావు (ఫార్వర్డ్), పాలాటి అప్పారావు (యు. కాం) గార్లు ఒక కమిటీగా ఏర్పాటు కాబడినారు. (స్వ. వి)

రాజప్రముఖులువుంటే భాషా రాష్ట్రాలు లేర్పడవని సుందరయ్య గారి అభిప్రాయం

జలంధర్, జూలై 4. భాషారాష్ట్రాల నిర్మాణానికి, పరిహారం యివ్వకుండా భూస్వామ్యమును రద్దుచేసే విధానానికి అనుకూలంగా వున్న ప్రజాస్వామ్య పక్షాలన్నీ కాశ్మీరు రాయబాలల 2 కోర్కెలను భారతదేశంలో పరిమితమైన చేరిక, రాజరికం రద్దు అనే 2 కోర్కెలను సమర్థించాలని పార్లమెంటులో కమ్యూనిస్టయిన శ్రీ పి సుందరయ్యగారు నేడు యిక్కడ ఉద్బోధించారు.

పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ శ్రీ సుందరయ్యగారు ఇలా అన్నారు "భారత రాజ్యాంగమువందలి ప్రాతిపదిక మక్కులను కాశ్మీర్ జాతీయ నాయకులు అంగీకరించివుండినట్లయితే వారు తమ భూసంస్కరణలను పరిహారం యివ్వకుండా అదరణలో పెట్టగలిగివుండేవారు కాదు సంస్థానాధీశ్వరులకు, రాజప్రముఖులకు స్వస్తి చెప్పకపోతే భాషారాష్ట్రాలు ఏర్పడజాలవు పరిపాలనా వ్యయమును, పోలీసు, రక్షణశాఖ ఖర్చును తగ్గించాలనీ, పరిహారం లేకుండా భూస్వామ్యమును రద్దుచేయాలనీ పార్లమెంటునందలి కమ్యూనిస్టుపార్టీ పట్టిడి చేస్తుంది.

అనంతపురము కళాశాల

ఆనర్సు బి. కాం కోర్సులు ఏర్పాటుచేయాలి ప్రభుత్వానికి పౌర బహిరంగసభ విజ్ఞప్తి

అనంతపురము, జూలై 8 అనంతపురము ఆర్ట్సు కళాశాలలో బి. ఎ. బి ఎస్. సి. ఇంటర్మీడియేటు క్లాసులలో ముత్తం 550 సీట్లు మాత్రం వుంటే దాదాపు 1500 అప్లికేషన్లు వచ్చినవి కాన సీట్లసంఖ్యను అధికపర్చవలెననీ, ఎన్ని సంవత్సరాలుగానో కొనసాగుతున్నప్పటికీ ఆనర్సు, బికాం మొదలగు గ్రాంతరగతులు ప్రారంభించకుండా ప్రభుత్వం కాలహరణము చేయుచున్నదనగాన వెంటనే తరగతులు ప్రారంభించవలెననీ, ఈ సంవత్సరం జూనియర్ బి. వి. క్లాసులలో 28 మంది విద్యార్థులను ప్రమోట్ లేకుండా డిటైన్ చేయడము విద్యాభివృద్ధి కర్గించవలెనను ఆశయమునకు విరుద్ధమగాన ఆ ధోరణి మార్చుకొని వారి డిటెన్షన్ రద్దుపరచవలెననీ, సైన్సుక్లాసులలో విద్యార్థుల జేరికలు తగ్గించవలెననీ నిన్న సాయంకాలము శ్రీ యం. పి. రంగనాయకులుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రభుత్వమును కోరుచూ తీర్మానింపబడెను సభలో విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు ప్రసంగించారు. (స్వ. వి.)

బళ్లారి జిల్లాబోర్డు

రోడ్ల మరమ్మతులకు 3 లక్షల రూ. అ మంజూరు

బళ్లారి, జూలై 2: నిన్న యిచట జరిగిన సమావేశంలో బళ్లారిజిల్లాబోర్డువారు, 1952-53 సం॥లో 96 రోడ్డు మరమ్మతు పనుల నిమిత్తం 8,10 వేల రూ.ల అంచనాలను మంజూరు చేశారు. పాత తాలూకాబోర్డు భవన ఆవరణలో ఉన్న ఖాళీ స్థలమును డా॥ సావిత్రీబాయి (మద్రాసు వ్యవసాయ మంత్రి డా॥ వాగనగౌడ్‌గారి ధర్మపత్నిగారి 99 సం॥రముల వరకూ, నెలకు 5 రూ.ల చొ॥న కౌలు కిచ్చుటకు అంగీకరించారు. ఇంకొక స్థలముకు కౌలు 1కిస్సు కంటెనీకి 40 సం॥ కౌలుమువరకు నెలకు 11/-చొ॥న కౌలుదారులుఅంగీకరించారు.(స్వ వి.)

విశాలాంధ్ర కమ్యూనిస్టుకమిటీ ఏర్పాటు

కార్యదర్శిగా చంద్ర రాజేశ్వర రావుగారి ఎన్నిక

సికింద్రాబాదు, జూలై 3. ఆంధ్ర, తెలంగాణా కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులు ఇక్కడ గత మూడుదినాలుగా సమావేశమై చర్చలు జరిపారు. పర్యవసానంగా విశాలాంధ్ర కమ్యూనిస్టు కమిటీ ఏర్పాటు అయినట్లు నేడు ప్రకటించారు. ఈ కమిటీలో 16 గురు సభ్యులు వుంటారు. చంద్ర రాజేశ్వర రావుగారు కార్యదర్శి. శ్రీ మందిత్తో కూడిన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకొన్నారు. విశాలాంధ్ర నెదుర్కొంటున్న వివిధ సమస్యలను ఈ సమావేశాలలో సాకల్యంగా చర్చించారు (యు. ప్రె)

సామాజిక సంస్థలకు విరాళాలు: ప్రజలబాధ్యత

సామాజిక సంస్థల నిర్వహణకు ప్రజలు విరివిగా విరాళాలివ్వాలనీ, ప్రభుత్వం వీటి నిర్వహణభారం భరించలేక పోతున్నారనీ హైదరాబాదు ప్రభుత్వ పలహారాదారు ఎం కె. జెల్లూడీ అన్నారు సీతాఫలమండీలో తిరభార్య కుట్టి జెల్లూడి పేరున కట్టిన కొన్నుబ్రసూతి ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన సందర్భంలో వెల్లూడి పైవిధంగా అన్నారు ఆ సోగ్యమంత్రి భూల్‌చంద్ గాంధి ఆస్పత్రి ప్రారంభోత్సవం జరిపారు. (పి. టి. ఐ.)

కర్నూలు జిల్లాలో కాంగ్రెసు ఆడ్‌హాక్ కమిటీలు

కర్నూలు, జూలై 4 కర్నూలు జిల్లా ఆడ్‌హాక్‌కమిటి అధ్యక్షులైన శ్రీ దోర్నాల వెంకటరత్నం శెట్టిగారు యీ క్రింది స్థలాలలో తాను కమిటీలు యేర్పాటుచేసినట్లు తెలిపిరి. యీ కమిటీలకు యెన్నికలులేవు. ఆడ్‌హాక్ కమిటి, కర్నూలు పట్టణం కాసులచిన్న తిమ్మయ్య (అధ్యక్షులు) యన్ యస్ సుప్తా (కార్యదర్శి) సి. యం. రామయ్య మరియు డి వి. సుబ్బాశాస్త్రి (సంయుక్త కార్యదర్శులు) 18 గురు సభ్యులు,

కర్నూలు తాలుకా

శ్రీ సి. బి రాఘవరెడ్డి (అధ్యక్షులు) కె. యి. అప్పన్న (కార్యదర్శి) ఎ. రాజశేఖరరెడ్డి బి. సి రామకృష్ణారెడ్డి (సంయుక్త కార్యదర్శులు) మరి 18 గురు కార్యనిర్వాహక సభ్యులు.

మార్కాపురం తాలుకా

జంకె రామిరెడ్డి (అధ్యక్షులు) ఓ. వి. రమణయ్య (కార్యదర్శి) కటికి సత్యనారాయణ మరియు రాముడు రామయ్య (సంయుక్త కార్యదర్శులు) మరి 18 గురు సభ్యులు.

నందికొట్కూరు తాలుకా

శ్రీ బద్దుల నారాయణ (అధ్యక్షులు) బి. కృష్ణమూర్తి (కార్యదర్శి) ఆర్. సూర్యనారాయణ (సహాయ కార్యదర్శి) 18 గురు కార్యనిర్వాహక సభ్యులు.

పత్తికొండ తాలుకా

శ్రీ పి. పీతారామిరెడ్డి (అధ్యక్షులు) శ్రీ వదనం శంకరశిర్మ (ప్రధాన కార్యదర్శి) యం. రామసుబ్బయ్య (సహాయ కార్యదర్శి) మరి 18 గురు సభ్యులు.

మద్దికెర పట్టణకమిటి

జింకా తిమ్మయ్య (అధ్యక్షులు) వై. లక్ష్మీనరసయ్య (కార్యదర్శి) కాయెత్తి లక్ష్మన్న, నిచ్చిన మెట్ల చిన్న సుబ్బరాయుడు (సహాయ కార్యదర్శులు) మరి 11 గురు సభ్యులు.

మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

కర్నూలు జిల్లాకాంగ్రెసు ఆడ్‌హాక్‌కమిటి సమావేశం నిన్నటి దినం జిల్లాకాంగ్రెసు శ్రీ దోర్నాల వెంకటరత్నం శెట్టిగారి అధ్యక్షతను జరిగెను. అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి నియోజక వర్గమునకు 1951 జనాభా ప్రకారం లక్షమందికి ఒక ప్రతినిధి యేర్పాటుచేయు విషయమై దీర్ఘముగా చర్చించి యింకొక సమావేశంవరకు వాయిదా వేశారు.

రాబోవు మున్సిపల్ యెన్నికలలో నంద్యాల, కర్నూలు మున్సిపాలిటీలలో కాంగ్రెసు ప్రతినిధులను పెట్టు విషయమై ఆయాస్థలాలనున్న కమిటీలలో చర్చించి తగు చర్యనైనటుకు అధ్యక్షునికి అధికారము యివ్వబడెను.

కర్నూలుపట్టణ, తాలూకా, పత్తికొండ తాలుకాపట్టణ, నందికొట్కూరు తాలుకా, మార్కాపురం తాలుకా కమిటీలను అధ్యక్షుడు నియమించిన దానిని కమిటివారు ఆమోదించిరి.

తిప్పిరెడ్డిపల్లెలో అగ్నిప్రమాదం

యర్రావారిపాళెం ఫిల్కా గైడు సంఘం ఆర్గనైజరు పి. నారాయణరెడ్డి గారిలా వ్రాస్తున్నారు:

"నాటెల్సారు తాలూకా తిప్పిరెడ్డి గారి పల్లెలో ఈ నెల 1 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి కొన్ని ఇళ్లు కాలిపోయినవి. షుమారు 10 వేల రూ. లు నష్టమైనట్లు అంచనా వేయబడింది. నిరాశ్రయులకు సహాయపడవలెనని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను

ఆంధ్ర కర్ణాటక సాహిత్య సమ్మేళనం

పండితారాధ్య వర్ధంత్యుత్సవములు

గుంతకల్లు, జూలై 2. శ్రీ గిరిరాజ సూర్య సింహాసనాధీశ్వర జగద్గురు వారికి పండితారాధ్య శివాచార్య మహాస్వాముల వర్ధంత్యుత్సవములు యిచ్చట గత 25, 26, 27 తేదీలలో వైభవంగ జరుపబడినవి. ఈ సందర్భంలో ఆంధ్ర కర్ణాటక సాహిత్య సమ్మేళనముగూడా జరుపబడినది.

నాటిఉదయం 7 గం॥ జగద్గురువులను రజత సింహాసనారూఢులను గావించి గుంతకల్లు తిమ్మరాజేంద్ర పురవీధులనుండా అద్దాలపల్లకీ ఉత్సవము జరిపారు

బొంబాయి, సైదాబాదు, మద్రాసు మైసూరు ప్రాంతములనుండి శ్రీవారి శిష్యవర్గములోని ప్రధానాచార్యులకవులు పండితులు గాయకులు ఉపన్యాసకులు పలువురు యీ ఉత్సవాలలో పాల్గొనే నిమిత్తం వచ్చారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రకర్ణాటక సాహిత్య సమ్మేళనమును, బొంబాయి హైకోర్టు వకీలుహీరేమఠ్ గారు ప్రారంభించారు. అనేకమంది కవి పండితులచే రాత్రి 10 గంటలవరకు ఆంధ్రకర్ణాటక సాహిత్యోపన్యాసములు జరిగినవి. లెంకపూరు నివాసులు శరణ సాహిత్యవిమర్శ సంపాదకులును అయిన బి శివమూర్తి శాస్త్రిలవారు, ఆంధ్రులు కర్ణాటకులు ఒకసంస్కృతికి చెందినవారని సోదాహరణంగా నిరూపించారు

రాజకీయముగా రాష్ట్రవిభజన విషయంలో పరస్పర పైత్రిని పాటించి, రాష్ట్రవిభజన సుగమ మయ్యేందుకు తోడ్పడగల ఉభయరాష్ట్రాల సాహితీపరులను రప్పించి, యిలాంటి సమ్మేళనమును కూర్చుట ప్రశంసాపాత్రమని చెప్పారు. సభలో సుప్రసిద్ధ గాయకులచే గానవిద్యాప్రదర్శనలు జనుపబడినవి.

ఆ మరుసటి సభలో డి శివమూర్తి గారిచే ప్రకటింపబడిన శ్రీ శైలజగద్గురువుల వారి జీవిత చరిత్రను హెచ్ యం. వీరభద్రయ్యగారు జగద్గురువుల వారికి సమర్పించారు. మంగళగీతములతో వాటి కార్యక్రమం సమాప్తి అయినది.

27 వ తేదీన ఆంధ్ర కర్ణాటకుల సాహిత్య విషయములకు, రాష్ట్రవిభజన విషయమునకు సంబంధించిన కొన్ని తీర్మానాలు చేయబడినవి.

ఆంధ్ర సాహిత్యమును గూర్చి బండారు తిమ్మయ్యగారు, కన్నడ సాహిత్యమును గూర్చి మరదబగంగాధర శివాచార్య మహాస్వామిగారు ఉపన్యసించారు. ఆయాకవి, పండితులఅర్హతల వనుసరించి, జగద్గురువుల వారిచే, అర్హతాపత్రములు, పతాకములు బహూకరింపబడినవి.

సంస్థానం యేకైంటు సెన్నమల్లరాధ్యుల వందన సమర్పణతో మంగళగీతములతో సభ సమాప్తిఅయినది.

నర్సాపురంలో 18 మందిపై 144 సెక్షన్

నరసాపురం, జూలై 4: నరసాపురం కౌపరస్తులు 18 గురిపై స్థానిక సబు మేజిస్ట్రేటు రెండు మాసముల పాటు 144 సెక్షన్ జారీచేశారు. ఈ విషయమై విచారించగా యీ దిగువ వివరములు తెలియవచ్చినవి.

యీ సంవత్సరము బజారుపాట 30 వేల రూపాయలకు శిఖాని ఛేర్రాజు గారి చేకంట్రాక్టు చేయబడెను. స్థానిక పంచాయితీ బోర్డువారు ప్రకటించిన షెడ్యులుకెట్ల ప్రకారము గాకుండా కంట్రాక్టరు, అదనముగా పన్నులు వసూలు చేయుచున్నాడని కొంత మంది వ్యక్తులు మార్కెటునందు ప్రవేశించి దుకాణదారులను హెచ్చుపన్నులు యివ్వకుండా చేస్తున్నారని తెలుస్తూంది - తాను అదనముగా పన్నులు వసూలు చేయుటలేదనియు, ఏవో విధనుగా తనకు నష్టము చేకూర్చుటకై అనవసరముగా మార్కెటునందు ప్రవేశించి యీవిధంగా ప్రచారముగావించి తనకు నష్టకష్టములు కలుగచేయుచున్నారని సదరు కంట్రాక్టరు మేజిస్ట్రీటుకు అర్జీ పెట్టుకొనినమీదట, మేజిస్ట్రీటు కంట్రాక్టరు యిచ్చిన పేర్ల ప్రకారం వారిపై 144 శెక్షను జారీ చేయబడినదట.

దీనిఫలితముగా చేపలబజారు వూరికి శివారులోనున్న పొన్న పిల్లియందు వలసినది. ఇందువిషయమై పురప్రముఖులు సమావేశమై చేపలబజారు స్థలమునకు వచ్చుపనులను, కంట్రాక్టరు హెచ్చుపన్నులు వసూలు చేయకుండా ఏర్పాట్లు చేయవలసినదిగను కోరారు. ఎగ్జిక్యూటివు ఆఫీసరు, పంచాయితీ బోర్డుఅధ్యక్షుడు, సభ్యులు సమావేశమై ఎవరికి ఎట్టివిధమైన నష్టముగాని, యిబ్బందులు కాని లేకుండా వ్యవహారము పరిష్కరించుటకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. (స్వ. వి.)

సారా ఉంచుకొన్నందుకు 2 నెలల కఠినశిక్ష

25 గ్యాలనుల దొంగసారాను పట్టుకొని వలుగురుపై కాకినాడ సబు ఇన్స్పెక్టరు వెంకటేశ్వరరావుగారు కేసు పెట్టగా ముద్దాయిలకు రెండేసి మాసాల చొప్పున కఠినశిక్ష విధించుచు కాకినాడ సబు మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పారు. (స్వ వి.)

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, Madras.

మద్రాస్ రేడియోకో విద్యాప్రచార కార్యక్రమం

మద్రాసు, జూలై 4. ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రం 1952-53 లో ప్రసారంచేసే విద్యాలయాల కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి డాక్టర్ ఎం వి కృష్ణారావుగారు జూలై 7 సోమవారం మధ్యాహ్నం 12-30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ కార్యక్రమాలు ప్రతి వారం సోమవారంనుంచి శుక్రవారం వరకు అయిదురోజుల పాటు ప్రసారం చేస్తారు. మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు మధ్యాహ్నం 12-30 నుంచి 1 గంటవరకు, ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 2-15నుంచి 2-45 వరకు, ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సాయంకాలం 4 నుంచి 4-30 గంటల వరకు ఈ కార్యక్రమాలు ప్రసారం చేయబడతవి.

ఈవిడాది కార్యక్రమాలలో ఒక కొత్తవిశేషం ఉన్నది. మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు ప్రతిబుధవారం మధ్యాహ్నం 12-30 నుంచి 1 గంట వరకు ఇంగ్లీషుభాష బోధింపబడుతుంది. ఇంగ్లీషు విద్యాబోధన తెలుగు తెలియ భాషలద్వారా జరుగుతుంది. లోగడవలెనే హిందీ భాష కూడా బోధింపబడుతుంది.

మద్రాస్ సర్కిల్లో పోస్టలు సౌకర్యాలు

మేజర్ రాజన్ వివరణ

మదరాసు, జూలై 3: పోస్టుమాస్టర్ జనరల్ మేజరు సి. వి. రాజన్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన తంతితపాలా సౌకర్యాలను వివరించారు.

తంతి తపాలా సలహా సంఘ సమావేశమునకు అధ్యక్షత వహిస్తూ పోస్టుమాస్టర్ జనరల్ సౌకర్యాలను చక్కగ వినియోగించుకో వలసిందిగ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఏమీ పనూటు చేయకుండా నగరంలో మొబైల్ పోస్టాఫీసు, రాత్రి విమానటపా సౌకర్యం అదనంగా కలుగజేయబడింద్రని వారన్నారు. వారంలో అన్ని రోజుల్లో వుత్తర ప్రత్యుత్తర సౌకర్యాలు ఏర్పాటు చేశాం ఢిల్లీ బొంబాయి, కలకత్తాలకు ఉత్తరాలు నుర్నారు అదనపు చార్జి లేకుండా రాత్రి విమానటపాలో పంపుతున్నాం ఆదివారాల్లో కొన్నిచోట్ల మాత్రమే ఎక్స్‌ప్రెస్ ఉత్తరాల బట్వాడా ఏర్పాట్లు వున్నాయి ఫలానిచోట ఈ ఏర్పాటు వుండా లేదా అని గమనించి ఉత్తరాలు వ్రాయాలి. ఆదివారాల్లో బట్వాడా ఏర్పాట్లు ఎక్కడ వున్నాయో తెలిపే జాబితాలు వుంటాయి. వానిని జనం చూచుకోవాలని పోస్టుమాస్టరు జనరలు అన్నారు.

ఉత్తరాలపై సాధ్యమైనంత వరకు అడ్రసులను, ఇంగ్లీషులో వ్రాయవలసిందిగ శ్రీ రాజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

రివెన్యూ మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, జూలై 4 ఈ రోజు సాయంత్రం శ్రీకాకుళంలో మద్రాస్ రెవిన్యూమంత్రి శ్రీ మాణిక్య వేలు నాయకరుగారిని శ్రీయుతులు ప్రకడకోటయ్య, (యం యల్. ఎ.) వేమవరపు వెంకటేశ్వర్లుగారలు కలుసుకొని, గత రెండు సంవత్సరాలుగా తేలివుడి రిజర్వేజన వ్యవసాయ సహకార సంఘముయొక్క యాజమాన్యము పాడుబడిలో యున్న మురుగొండపాడులోని బంజరుభూమిని, ఆ సంఘమునకు శాశ్వతముగా యిప్పించాలని, బాపట్ల సమీపములో ఒకవకీలు, మరియిద్దరు భూస్వాములకు 25 సంవత్సరాల కౌలుకు యివ్వబడిన 150 యకరాలభూమిని, ఆ భూమిని సేద్యం చేస్తున్న చిల్లర గొల్లపాలెం, బాపట్లలోని భూమిలేని పేదప్రజలకిచ్చి, ఒక సహకార సంఘమును యేర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

చీరాల సమీపమునగల రొంపేరు మురుగు కాల్వకు తూర్పు, పశ్చిమ దిక్కులలో వున్న దాదాపు 30 వేల యకరాలభూమిని ధనవంతులైన రాజకీయబాధితులకు గాక, భూములులేని పేదప్రజల సౌకర్యం నిమిత్తం వ్యవసాయ సహకారసంఘం యేర్పాటు చేసి, ఆ సంఘమునకు అప్పగింతపెట్టాలని కూడా శ్రీ కోటయ్యగారు నివేదించారు. బడ్జెటు సమావేశానంతరం ఆ ప్రాంతమును స్వయంగా చూచుటకు రాగలవని మంత్రి మాణిక్యవేలుగారు చెప్పారు. ఆ భూములకు పంటనీరు సరఫరా విషయమై కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని మంత్రిగారు చెప్పారు.

మద్రాసు బాలబాలికల సహాయ సమితి కృషి

మద్రాసు, జూలై 3: మద్రాసు విజిలెన్సు సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. డి. డి. నాయుడు గారితో కలసి న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరావు గారు జూలై 1 వ తేదీన బాలసేవకుల న్యాయస్థానము, బోయిస్‌క్లబ్, బోయిస్ రిసెప్షన్ హోమ్, గరల్స్‌క్లబ్, గరల్స్ రిసెప్షన్‌హోమ్, సీనియర్, జూనియర్ సర్టిఫైడ్ గరల్స్‌స్కూల్సు దర్శించారు మద్రాసు బాలబాలికల సహాయ సమితి చేస్తున్న కృషిని న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణ రావుగారు ప్రశంసించారు.

మునిసిపల్ ఎన్నికలలో నామినేషన్లు

నిబంధన సవరణ చేయడానికి ప్రభుత్వ సంకల్పం

మద్రాసు, జూలై 3: మ్యునిసిపల్ ఎన్నికలలో డిపాజిట్ కోల్పోయే పద్ధతిపై పోటి నుండి ఉపసంహరించుకొనడానికి అభ్యర్థులకు అవకాశం కల్పించే నిబంధనను సవరణ చేయడానికి మద్రాసు ప్రభుత్వం సంకల్పించినది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కార్పొరేషన్ కౌన్సిల్ ఎన్నికవిషయంలో అమలులో ఉన్న నిబంధనను సవరణ చేసి ప్రతిపాదనను భారత ప్రభుత్వానికి తెలియపరిచినది.

నామినేషన్ల పరీక్షకు నిర్ణయించబడే ఆఖరి రోజు తరువాత మూడు రోజుల లోగా డిపాజిట్ కోల్పోయే పద్ధతిపై అభ్యర్థిత్వం ఉపసంహరించుకొనడానికి ప్రభుత్వం అవకాశం కల్పించనున్నది. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల రీత్యా నామినేషన్ల పరీక్షకు నిర్ణయింపబడే ఆఖరి రోజు మరుసటిసాయంకాలంకంటలలోగా అభ్యర్థులు డిపాజిట్ కోల్పోనవసరం లేకుండాను, పోలింగు తేదికి ఏడు రోజులు ముందు వరకు డిపాజిట్ కోల్పోయే పద్ధతిని తమనామినేషన్లు ఉపసంహరించుకొనవచ్చు ఈ నిబంధనల రీత్యా డిపాజిట్ కోల్పోయే పద్ధతిని నామినేషన్ ఉపసంహరించుకొనడానికి ఉన్న వ్యవధి కూడా ముగిసిన తరువాత కాని ఎన్నికల గుర్తులు కేటాయించబడడం లేదు అందువల్ల అభ్యర్థులు తమ ఎన్నికల గుర్తులు ప్రచారం చేసుకొనడానికి నాలుగయిదు రోజుల వ్యవధి మాత్రమే ఉంటున్నది. ఇది చాలదని చాల మంది ఫిర్యాదు చేస్తున్నారు. ఈ కారణం చేతనే ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు సవరణ చేయడానికి ప్రభుత్వం సంకల్పించినది.

పండితులకు స్కూల్ ఫైనల్ నిబంధన

విద్యామంత్రివద్దకు రాయబారం

మద్రాసు, జూలై 4: విశాఖజిల్లా పండితి పరిషత్ కార్యదర్శి ఎ. వరసింహశర్మ, కొటూరు వెంకటేశ్వరరావు, జీవులపల్లి కృష్ణశాస్త్రి గారలు మొన్న విద్యామంత్రి డా॥ యం. వి. కృష్ణారావుగారివద్దకు రాయబారం వెళ్లారు. పండితులకు యస్. యస్. యల్. సి పరీక్షయందు తీర్థులుకావాలనే నిర్బంధంలేకుండా ఫస్టుగ్రేడు పండితులు స్కేలు యిప్పించాలని, లోవర్ ఫారములనుండి, హయ్యర్ ఫారములకు నేరుగ ప్రమోట్ అయిన పండితులకూ గూడా యీ స్కేలు వర్తింపచేయాలని విద్యామంత్రికి మనవిచేశారు.

మంత్రి కృష్ణారావుగారు శ్రద్ధగా విని, యిందుకు పరిపాలనా విషయిక మైన యిబ్బందులుంటే వాటిని తొలగించే మార్గములను అవలంబించి విమర్శించి నిర్ణయం జరగాల్సి ఉంటుందనీ, ఆగస్టులో తిరిగి సంప్రదించగలమనీ సమాధానం చెప్పారు.

పట్టుమరపట్టడంపై నిర్బంధాలు రద్దు

మద్రాసు, జూలై 4: పట్టు మరపట్టడాన్ని గూర్చి ఉన్న నిర్బంధాన్ని మద్రాసు ప్రభుత్వం వారు తొలగించారు.

అనర్హత తొలగింపు

మద్రాసు, జూలై 5: చిత్తూరు శాసనసభ్యులు శ్రీ శ్రీంగారంగారికి, చిన్నమరెడ్డిగారల అనర్హతను ఎన్నికల కమిషనువారు తొలగించారు

ఆంధ్రా ట్రెయినింగు కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, విజయవాడ.

ఈ దిగువ వివరించబడిన శాశ్వతాధికారపు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ది 15-7-52 వ గాని అంతకుముందుగగాని సెక్రిటరీకి చేరవలెను. దరఖాస్తుదార్లు వారివయస్సు, కులము, విద్య, వృత్తి, యోగ్యతలు దరఖాస్తులో తెలుపవలెను. సెలక్టుఅయిన అభ్యర్థులు ది 31-7-52 వ గాని అంతకుముందుగగాని ఉద్యోగమున చేరవలెను. తెలుగు తెలిసి పూర్వానుభవముగల దరఖాస్తుదార్లకు ప్రాధాన్యత యివ్వబడును.

1. ఒక ప్రిన్సిపాల్ స్కేలు 400-25-800, నెల 1 కి ప్రిన్సిపాల్ అలవెన్సు రు 50/-; కారు అలవెన్సు రు 50/-; ఉచితనివాసము. ఆర్ట్సు లేక, సైన్సు (గ్యాక్యులేటు) పట్టభద్రుడ